WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 26, 2024 | సంపుటి - 20 | సంచిక 195 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## ఏప్రిల్ 8 నుంచి మే 19 వరకు లీగ్ మ్యాచ్

### ఐపీఎల్ మ్యాచ్‌ల ఫుల్ షెడ్యూల్ విడుదల..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ఈ నెల 21న ప్రారంభమైన విషయం తెలిసిందే.. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు జరిగాయి. లోక్‌సభ ఎన్నికల కారణంగా తొలి 21 మ్యాచ్‌ల షెడ్యూల్ మాత్రమే విడుదలైంది. ఈ నేపథ్యంలో మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో.. బీసీసీఐ ఐపీఎల్ 2024 మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది.

02

## ఎర్రబెల్లి బెదిరించి రూ.50 లక్షలు తీసుకున్నడు..

### సీఎం రేవంత్‌కు వ్యాపారి ఫిర్యాదు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి శరణ్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు తనను అక్రమంగా నిర్బంధించి తన సమీప బంధువు విజయ్ పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

02

## రాడిసన్ బ్లూ కేసు

### తప్పుడు వార్తలు రాసిన వారిపై దావా..!

హైదరాబాద్ : రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన డ్రగ్స్ కేసులో తప్పుడు వార్తలు ప్రసారం చేసిన 16 మీడియా సంస్థలకు రాజేంద్ర ప్రసాద్ పాకాల లీగల్ నోటీసులు పంపారు. ఒక్కో మీడియా సంస్థపైన రూ. 10 కోట్ల దావా.. మొత్తంగా రూ. 160 కోట్లకు దావా వేశారు పాకాల. రాడిసన్ బ్లూ హోటల్లో జరిగిన డ్రగ్స్ దందాలో సూత్రధారి రాజేందప్రసాద్ పాకాల అని పలు మీడియా సంస్థల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో తన మీద అనవసర వార్తలు రాశారని మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు పంపారు.

02



## ఇసిఐఎల్‌లో ఉద్యోగాల నోటిఫికేషన్

**హైదరాబాద్, నినాదం న్యూస్:**

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, దేశవ్యాప్తంగా ఈసీఐఎల్ ప్రాజెక్టు పనుల్లో వివిధ ఖాళీల భర్తీకి వేర్వేరుగా నాలుగు నోటిఫికేషన్లు విడుదల చేసింది. వీటి ద్వారా మొత్తం 81 గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ, టెక్నీషియన్, ట్రైనీ ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో డిగ్రీ లేదా పీజీ డిగ్రీ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈ పోస్టుల భర్తీకి మార్చి 23న ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ ప్రారంభంకాగా.. ఏప్రిల్ 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. పోస్టుల ఆధారంగా రాతపరీక్ష, ఇంటర్వ్యూ, ట్రేడ్ టెస్ట్, సర్టిఫికేట్ల పరిశీలన ఆధారంగా ఉద్యోగ ఎంపికలు చేపడతారు.

# ఏ రైతును చూసినా కన్నీళ్లే

- ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

### రైతన్నలను పట్టించుకునే నాథుడే లేడు

**వరంగల్,మార్చి25 (నినాదం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు రైతుల కళ్లల్లో ఆవేదన.. కన్నీళ్లు చూశామని తెలిపారు. సత్తమ్మ అనే మహిళ నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని.. పైగా నాలుగు లక్షల రూపాయలు అప్పు అప్పు అయినట్లుగా ఆమె చెప్పిందని వెల్లడిరచారు. కేసీఆర్ హయాంలో అయితే ఒక్క గుంట కూడా ఎండ లేదని గుర్తుచేశారు. ఇప్పుడు కనీసం పట్టించుకునే నాథుడే లేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.మరో వైపు రైతు బంధు రాకపోవడం, కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోతుంటే కూడా పట్టించుకుని నాథుడే లేరన్నారు.

02





## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

**హైదరాబాద్:**

ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

02

## వయనాడ్ నుంచి బిజెపి చీఫ్ పోటీ

### రాహుల్‌పై పోటీకి దిగిన సురేంద్రన్

**న్యూఢిల్లీ:**
రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై .. ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ కె సురేంద్రన్ పోటీ పడనున్నారు.

## మొండివైఖరి వదిలేసి భారత్‌తో చర్చలు జరపండి!

### మాల్దీవుల మాజీ ప్రెసిడెం సోలిప్ సూచన

02

**న్యూఢిల్లీ:**
మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జూ దేశ రుణ పునర్నిర్మాణాన్ని పరిశీలిస్తున్నట్లు మీడియా నివేదికలను తాను చూశానని మాజీ ప్రెసిడెంట్ సోలిప్ అన్నారు. దీనిపై భారత్‌తో మాట్లాడాలనుకుంటున్నాను.. అయితే ఆర్థిక సవాళ్లు భారతదేశం అప్పుల వల్ల కాదన్నారు.

## మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట

### - అమెరికాలో ఉన్న మాజీ అధికారి

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

02



**హైదరాబాద్, నినాదం న్యూస్:**

తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలు పెట్టారు.

# మాట మనోరంజకం.. ప్రగతి ప్రజారంజకం

### ప్రగతి పనుల్లో రాజ్ ఠాకూర్, ఒక్కో సమస్య పరార్



- ప్రజాపాలనకు ప్రాకారం, రామగుండం మార్పునకు శ్రీకారం
- కీలకంగా మారిన రోడ్ల విస్తరణ, పెరుగుతున్న ప్రజాదరణ
- అనేక పనులు,వందరోజుల్లో వందల కోట్ల నిధులు
- అవినీతికి చోటులేదు,సొంతోళ్లయినా సహించేదిలేదు
- మక్కాన్ సింగ్ మంచిపనులపై నియోజకవర్గ ప్రజల హర్షం

**గోదావరిఖని, మార్చి25(నినాదం న్యూస్):**

ఊరు మనకేమిచ్చిందనే దానికన్నా, ఊరికి మనమేమిచ్చామని తనకుతాను ప్రశ్నించుకున్న నేత. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనే తపన,మన వాళ్లకు మంచిచేయాలనే ఆకాంక్ష ఆయన్ని ఐదు సార్లు అసెంబ్లీ బరిలో నిలిపింది. ఈ క్రమంలో ఎన్ని ఓటమిలెదురయినా అభిమానుల అండ, సతీ సాకారమే సైన్యంగా మొక్కవోని దీక్షతో ముందుకు నడిపింది. నాతో పాటు నా ఊరూ ఎదగాలని అనుక్షణం తపించిన స్వయం ప్రకాశ నేత. ఆయనే రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.అనేక అపజయాలను దాటి తొలిసారిగా ఎమ్మెల్యే పదవినధిష్టించి వందరోజులు పూర్తిచేసుకున్న సంసర్భంగా నినాదం సందర్భోచిత కథనం..

మిగతాలు 2లో..



### మార్పుకోసం తపన.. సియం చుట్టూ ప్రదక్షిణ

చరిత్రచూడని విధంగా నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన దరిమిలా, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రమాణస్వీకార క్షణంనుండే స్థానిక సమస్యల పరిష్కారానికి అన్వేషణ మొదలెట్టారు. రామగుండం అభివృద్ధికి కావాల్సిన నిధులకోసం నిత్యం రాష్ట్ర సచివాలయంలో సియం రేవంత్ రెడ్డి చుట్టూ పట్టువదలని విక్రమార్కుడిలా ప్రదక్షిణలు చేస్తున్నారు.దశాబ్దకాలం అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయాత్తం చేసి ఎక్కడ,ఎవ్వరికీ ఏ సమస్యా తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు

- సీఎం ఇంట హోలీ సంబురాలు
- మనువడితో సెలబ్రేట్ చేసుకున్న రేవంత్ రెడ్డి
- వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు



02

**హైదరాబాద్:**
తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు.

## ఎర్రబెల్లి బెదిరించి రూ.50 లక్షలు తీసుకున్నడు

**మొదటిపేజీ తరువాయి**

రెండు రోజులపాటు తనను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా... రూ.50 లక్షలు ఇవ్వాలంటూ తన కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపించారు. దీంతో తన స్నేహితుడు రూ.50 లక్షలు వీరికి అందజేశారని, అనంతరం తనను వదిలి పెట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేశానని, అయితే ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు తన వద్దకు పోలీసులను పంపి బెదిరించడంతో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నానని వివరించారు. ఆగస్ట్ 21, 2023న తాను ఆఫీస్‌కు వెళ్తుండగా సివిల్ దుస్తుల్లో కొందరు వ్యక్తులు తనను అడ్డగించి తాము పోలీసులమని చెప్పి సీసీఎస్‌కు తీసుకెళ్లారని వివరించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి కొట్టారని ఫిర్యాదులో ఆయన వివరించారు. పలువురి నుంచి అక్రమంగా నగదు డిపాజిట్లు సేకరించినట్లు తనపై ఏసీపీ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేస్తానంటూ బెదిరించారని ఈ సందర్భంగా వివరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని వ్యాపారి శరణ్ చౌదరి కోరారు.

## ఐపీఎల్ మ్యాచ్?ల పూర్తి షెడ్యూల్ విడుదల..

**మొదటిపేజీ తరువాయి**

ఏప్రిల్ 8 నుంచి మే 19 వరకు లీగ్ మ్యాచ్ లు జరుగనున్నాయి. మే 21న క్వాలిఫైయర్ 1, మే 22న ఎలిమినేటర్, మే 24న క్వాలిఫైయర్ 2, మే 26న ఫైనల్ మ్యాచ్ జరుగనున్నాయి. ఐపీఎల్ 2024 ఫైనల్ మ్యాచ్ మే 26న చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరుగనుంది. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగనుండగా.. రెండో క్వాలిఫయర్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరగనుంది. లీగ్ దశలో మూడు, నాల్గవ స్థానాల్లో ఉన్న జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉంటుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు మధ్య క్వాలిఫయర్-2 మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత క్వాలిఫయర్-1, 2 విజేతల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు.

## రాడిసన్ బ్లూ కేసు.. తప్పుడు వార్తలు రాసిన వారిపై దావా

**మొదటిపేజీ తరువాయి**

అసత్య కథనాలతో తన పరువుకు భంగం కలిగించారని పాకాల రాజేంద్రప్రసాద్ నోటీసుల్లో తెలిపారు. ఒక్కో మీడియా సంస్థపై రూ.10 కోట్ల దావా చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. తప్పుడు కథనాలను వారంలోగా ఆన్‌లైన్‌లో నుంచి తొలగించాలని ఆదేశించారు. ఆయా మీడియాసంస్థలతోపాటు గూగుల్ ఇండియా, యూట్యూబ్ సంస్థలకు రాజేంద్రప్రసాద్ నోటీసులు పంపారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు నష్టం కలిగించారని, తాను అనుభవించిన మానసిక వేదనకు పరిహారం చెల్లించాలని నోటీసుల్లో డిమాండ్ చేశారు. తనకు ఆయా సంస్థలు క్షమాపణ కూడా చెప్పాలని కోరారు.



## ఏ రైతును చూసినా.. కన్నీళ్లే

**మొదటిపేజీ తరువాయి**

ఇంకోవైపు వడగండ్ల వానతో తీవ్రమైన పంట నష్టం జరిగిందని తెలిపారు. దాదాపు 20 లక్షల ఎకరాలు పంట నష్టం జరిగినట్టు తెలుస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో అంచనా వేయడానికి, పరిశీలన చేయడానికి కూడా ముఖ్యమంత్రికి, మంత్రులు సమయమే లేదా? అని ప్రశ్నించారు. జిల్లా అధికారులనైనా పంపించి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. పైగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు బ్యాంకర్ల వేధింపులు కూడా ఎక్కువయ్యాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో రైతులకు బ్యాంకులు నోటీసులు పంపి లోన్ కడతారా? లేదా? అని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాణస్వీకారం చేయగానే రుణమాఫీ చేస్తామని.. అది కూడా డిసెంబర్ 9నే చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. ఒక్క హామీపై కూడా కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇక ఆరు గ్యారంటీలపై కూడా ప్రజలకు నమ్మకం లేదన్నారు. అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగుతారని నిలదీశారు. ముఖ్యమంత్రికి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడానికి.. వాళ్ల ఇళ్లకు వెళ్లడానికి సమయం ఉందని కానీ.. రైతుల సమస్యలను పట్టించుకోవడానికి లేదా? అని ప్రశ్నించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తోందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రంలోని లక్షలాది రైతులతో కలిసి సచివాలయం ముట్టడి చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

## వయనాడ్ నుంచి బిజెపి చీఫ్ పోటీ

**మొదటిపేజీ తరువాయి**

2009 నుంచి వయనాడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తున్నది. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో సురేంద్రన్ పత్తనంమిట్ట స్థానం నుంచి పోటీ చేశారు. 2016 ఎన్నికల్లో మంజేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి సురేంద్రన్ 89 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో జరిగిన బైపోల్స్ లో పోటి చేసి ఓటమి చెందారు. 2020లో కేరళ బీజేపీ చీఫ్‌గా నియమితుడయ్యారు. శబరిమలలో మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆందోళనలు చేపట్టారు. కేరళలోని తిరువనంతపురం తర్వాత వయనాడ్ స్థానం కీలకంగా మారింది. తిరువనంతపురంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపీ శశి థరూర్ మధ్య పోటీ జరగనున్నది.

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. బీఆర్ఎస్ నుంచి చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి బిజెపి నిరాకరించింది. దీంతో ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆయన వరంగల్ నుంచి ఎంపిగా పోటీ చేసే అవకాశం ఉంది.

# మాట మనోరంజకం ప్రగతి ప్రజారంజకం



(మొదటిపేజీ తరువాయి)

### సియంను ఒప్పించి ఆగిన నిధులు తెప్పించి..

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రామగుండం నగరపాలక సంస్థ అభివృద్ధికి రూ 100 కోట్ల నిధులు ప్రకటించింది. నెలలు గడుస్తున్నా సదరు నిధుల ప్రకటన కార్యరూపం దాల్చలేదు. అలా నిలిచిపోయిన టియుఎఫ్ఐడిసి 100 కోట్ల నిధులను రాజ్ ఠాకూర్ పట్టుబట్టి,సియం సాకారంతో మంజూరు చేయించారు. సదరు ఆ నిధులకు చెందిన పనులు టెండర్లకు సిద్దంగా ఉన్నాయి. అదే విధంగా అంతర్ గామ్ మండలానికి ఎన్ ఆర్ ఈజీ ఎస్ పనుల కింద రూ 2 కోట్ల 63 లక్షలు మంజూరు చేయించారు. గత కార్పోరేషన్,రాష్ట్ర ప్రభుత్వ పాలకవర్గాల నిర్లక్ష్యం మూలంగా ఉపయోగించుకోలేకపోయిన కేంద్ర ప్రభుత్వ అమృత్ నిధులు ప్రస్తుత ప్రభుత్వ చొరవతో రూ 2.5 వందల కోట్లు మంజూరయ్యాయి. వాటితో నగరంలోని ఆయా డివిజన్లలో ఓపెన్ డ్రెయిన్ల నిర్మాణాలు కానున్నాయి.



రోడ్డు విస్తరణలో నష్టపోతున్నవారికి భరోసానిస్తూ...



ఓల్డ్ అశోక థియేటర్ వద్ద కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

### ట్రాఫిక్ కు స్వస్తి,రహదారులకు విముక్తి..

రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని పట్టణ వాణిజ్య ప్రాంత అంతర్గత రహదారులు ఇరుకుగా ఉండి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారాయి. దశాబ్దాలుగా ప్రయాణీకులు,పాదచారుల సమస్యకు రాజ్ ఠాకూర్ ముగింపు పలకనున్నారు. సదరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా రోడ్ల విస్తరణ చేపట్టారు. ఎసిడిపి,డిఎంఎఫ్ టి చెందిన రూ 50 కోట్లతో అంతర్గత రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టారు. స్థానిక న్యూ అశోక థియేటర్ నుండి పట్టణ ప్రధాన చౌరస్తా మీదుగా రీగల్ షూ మార్ట్ వరకు, అక్కడినుండి మేదరిబస్తీ రోడ్ వెంకటేశ్వర సైకిల్ స్టోర్ వరకు,లక్ష్మీ నగర్ ఓల్డ్ అశోక థియేటర్ వరకు రోడ్ల విస్తరణ చేయనున్నారు.ఈ ప్రక్రియమూలంగా నష్టపోయిన చిరువ్యాపారులకు సైతం ప్రత్యామ్నాయ పునరావాసాలు అధికారులు కల్పించనున్నారు. దీంతో దశాబ్దాల చరిత్రలో ఎవ్వరికీ దక్కని ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కే దక్కిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### తప్పునకు స్థానంలేదు: చేస్తే క్షమించేది లేదు.

రొటీన్ ప్రజాప్రతినిధి మాదిరిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వద్ద అక్రమార్కులు,అవీనీతి పరులకు ఏమాత్రం స్థానం లేదు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సామాన్యులకయితేమందలింపు, అనుచర,అభిమానులకయితే దండించే వేదికగా మారింది. దీంతో ఆయా వ్యాపార,దందాలు సాగించే అనుచర వర్గంలో ఒక్కసారిగా మార్పుమొదలైంది.

### అడుగున అడుగై.. మనాలీఠాకూరై..

నాటి షాప్ ఛైర్మన్ నుండి నేటి ఎమ్మెల్యేవరకు సాగిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రయాణంలో ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ పాత్ర అత్యంత కీలకంగా మారింది. కన్న ఊరికి సేవచేయాలనే భర్త చిరకాల సంకల్పంలో మనాలీ ఠాకూర్ ఆయన పోటీచేసిన ప్రతీసారీ వెన్నంటే ఉండి వెన్నుదన్నుగా నిలిచింది.ఇటీవలి ఎన్నికల్లో ప్రత్యర్థులు ఎన్ని అవమానాలకు గురిచేసినా రాజ్ ఠాకూర్ కు తోడుగా రాణీ రుద్రమవలె రాజీలేని పోరాటం సాగించింది.

### ప్రయోజనమేదైనా ప్రజలదే..

**ఎంఎస్‌రాజ్ ఠాకూర్**
**ఎమ్మెల్యే రామగుండం**

ప్రభుత్వ యంత్రాంగం గానీ,ప్రయివేటు వ్యాపారులు గానీ గత మాదిరిగా వ్యక్తిగతంగా మాకేమీ చేయాల్సిన అవసరం లేదు. మా పేరు చెప్పి నా వాళ్లైవరైనా అక్రమాన్ని కోరినా చేస్తే సహించను. నేను శాసన సభలో కాలుపెట్టింది నా రామగుండ అభివృద్ధికోసమే. ప్రయోజనమేదైనా అది నా ప్రజలకే చెందాలి.

# ఘనంగా హోలీ సంబురాలు

**మొదటిపేజీ తరువాయి**

ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సెలబ్రేషన్స్‌లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్‌తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకుంటున్నారు. కాగా.. హోలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. హోలీ ఆడిన తర్వాత స్నానం చేసేందుకు వార్ధా నదికి వెళ్లిన నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. యువకుల మృతదేహాలను గుర్తించారు. నలుగురు యువకులు కౌటాల మండలం నదిమాబాద్‌కు చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కౌటాల ఆస్పత్రికి తరలించారు.ఇటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట వీధిలో మినీ వాటర్ ట్యాంక్ కూలింది. ఈ ఘటనలో బాలిక చనిపోయింది. రాత్రి కామదహనం సందర్భంగా వేసిన మంటలకు పక్కనే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ వేడెక్కి కూలడంతో బాలిక ప్రణతి చనిపోయింది. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలోనూ విషాదం చోటుచేసుకుంది. నందుపల్లికి చెందిన జగన్, సురేష్ హోలీ అడి స్నానం చేసేందుకు వెళ్లి పెద్ద చెరువులో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో జగన్, సురేష్ మృతదేహాలను వెలికి తీయించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా స్నేహితులతో కలిసి విశాఖ ఆర్కే బీచ్‌కు వచ్చిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వెంటనే అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ ఆ ఇద్దరిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. యువకులు కౌశిక్, బషీర్‌గా గుర్తించారు.

# మొండివైఖరి వదిలేసి భారత్‌తో చర్చలు జరపండి!

**మొదటిపేజీ తరువాయి**

మాల్దీవులు చైనాకు 18 బిలియన్ల మాల్దీవుల రుఫియా రుణాన్ని కలిగి ఉంది.. భారతదేశానికి 8 బిలియన్ల రుణాన్ని కలిగి ఉంది అని తెలిపారు. దానిని తిరిగి చెల్లించే కాలం కూడా 25 సంవత్సరాలు అని చెప్పారు. అయితే, మా పొరుగు దేశం ( భారత్ ) సహాయం చేస్తారని నాకు నమ్మకం ఉంది.. మనం మొండి వైఖరిని అవలంబించడం మానేసి వారితో మాట్లాడటం ప్రారంభించాలని ముయిజ్జూని సోలిహే కోరారు.మాకు సహాయం చేసే అనేక పార్టీలు ఉన్నాయి.. కానీ ముయిజ్జూ రాజీ పడటానికి ఇష్టపడడు అని సోలిహే తెలిపారు. ముయిజ్జూ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఎండీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను ఈ సర్కార్ మళ్లీ ప్రారంభించి ప్రజలను మోసం చేస్తోందని మాజీ రాష్ట్రపతి అన్నారు. ఆ అబద్ధాన్ని కప్పిపుచ్చేందుకే ప్రస్తుత మంత్రి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలోనూ.. ఆ తర్వాత భారత్‌పై విమర్శలు చేయడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.. మానవతా, వైద్య తరలింపు కోసం ఉపయోగించే మాల్దీవులలోని మూడు విమానయాన స్థావరాలలో మోహరించిన 88 మంది భారతీయ సైనిక సిబ్బందిని మే 10 నాటికి పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రెసిడెంట్ ముయిజ్జూ డిమాండ్ చేశారు అనే విషయాన్ని సోలిహే గుర్తు చేశారు.ఇక, ఇప్పటికే 26 మంది భారతీయ సైనిక సిబ్బందితో కూడిన మొదటి బృందం మాల్దీవులను విడిచి పెట్టింది అని మాజీ అధ్యక్షుడు సోలిహే తెలిపారు. వారి స్థానంలో స్థానిక సైనికేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే, మాల్దీవులకు భారతదేశం అత్యంత సన్నిహిత మిత్రదేశంగా ఉంటుందని ముయిజ్జు చెప్పారు.. ఏప్రిల్ 21వ తేదీన మాల్దీవుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ముందు భారత్‌తో సయోధ్యకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు బయటకు వచ్చాయి. చైనా మద్దతుదారు ముయిజ్జూ భారతదేశం నుంచి రుణ విముక్తి పొందడం కోసం ఇలాంటి కామెంట్స్ చేశాడని మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ ా వ్యాఖ్యనించారు.

## కెనడాను వణికిస్తోన్న భారీ మంచు తుఫాన్.!

టొరొంటో : మంచు తుఫాన్‌తో కెనడా విలవిల్లాడుతోంది. ముసురు పట్టినట్టుగా నాన్‌స్టాప్‌గా మంచు వర్షం కురుస్తోంది. కెనడా మొత్తం మంచుతో నిండిపోయింది. ఇళ్లు, భవనాలు, రోడ్లు ఇలా ఏది చూసినా ఎటుచూసినా కనుచూపు మేర మంచే కనిపిస్తోంది. భారీ మంచు తుఫాన్ కారణంగా రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోతోంది. రోడ్లపై మంచును ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా క్షణాల్లోనే మళ్లీ మంచు కమ్మేస్తోంది. కుండపోత వాన కురిసినట్టుగా దంచి కొడుతోంది మంచువర్షం.

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు


**మొదటిపేజీ తరువాయి**

ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.

## మూడు పువ్వులు ఆరు కాయలుగా...

# వైన్ షాపులు





- ప్రభుత్వ భూమిలో ఇష్టారాజ్యంగా వెలసిన వైన్ షాప్
- పంట పొలాలను పాడు చేస్తున్న మందుబాబులు
- ప్రశ్నించిన రైతులపై తిరగబడుతున్న వైన్స్ యజమానులు
- పంచాయతీ కార్యదర్శితో మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం
- కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కిన తహశీల్దార్
- పవిత్ర పుణ్యక్షేత్ర ప్రతిష్టకు గొడ్డలిపెట్టుగా మారిన వైన్ షాపులు

**కొల్చారం, మార్చ్ 25 (నినాదం న్యూస్):** వ్యాప్తంగా వైన్ షాపులు కిర్రు మంటున్నాయి. వైన్ షాప్ యజమానుల అండదండలతో ప్రతి గ్రామంలో సుమారుగా ఐదు నుంచి పది బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. బెల్ట్ షాప్ ల వలన గ్రామాలలోని యువత మద్యానికి బానిసలవుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి వయసుతో సంబంధం లేకుండా ఇష్టరాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులు నడిపే వారితో అధికారులు వస్తే తామే చూసుకుంటామని చెప్పి ఎమ్మార్పీ ధర కంటే 10 నుండి 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని 254 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో వైన్స్ ఏర్పాటు చేయడంపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులు వైన్స్ లో మద్యం కొనుగోలు చేసి తమ పంట పొలాల్లో కూర్చొని మద్యం సేవించి సీసాలను పగలగొట్టడం, ప్లాస్టిక్ వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పారవేయడం వలన తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయమై రైతులు పలుమార్లు వైన్స్ యజమానులతో మందు బాబులను తమ పంట పొలాల వైపు రానీయవద్దని మొరపెట్టుకోగా వైన్స్ యజమానులు మాత్రం "పంట పొలాల్లో మందు సేవించరాదు" అనే సూచిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడమే కాక రైతులపై బెదిరింపులకు పాల్పడుతూ వారిని భయాందోళనలకు గురి చేయడం గమనార్హం. కాగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పాతూరి రాజేందర్ గౌడ్ తండ్రి పెంటా గౌడ్ తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని పోతంశెట్టిపల్లి గ్రామ సభలో కార్యదర్శికి, ప్రత్యేక పాలనాధికారికి ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అసైన్డ్ భూమిలో వైన్స్ ఏర్పాటుపై మండిపడ్డ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈ విషయంపై తగిన చర్య తీసుకోవాల్సిందిగా స్థానిక తహసీల్దార్‌కు ఆదేశాలు ఇవ్వగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్ర పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



అయ్యా ఈ వైన్స్ షాపు వలన మా పంట పొలాలు ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోవడమే కాకుండా పంట పొలాలలో సీసాలు పగల కొట్టడం వలన అటు పశువులకు ఇటు మనుషులకు ప్రమాదాల బారిన పడుతున్నాం అంతేకాకుండా మా పంట నాశనం అవుతున్నాయి. మేము చాలా రకాలుగా ఆర్థికంగా నష్టపోతున్నాం. నా పైన దయ చూపరు.

– బాధితుడు,– పాతూరి రాజేంద్ర గౌడ్

## ముత్తారం మానేరులో భారీగా ఇసుక చోరీ

గ్రామస్తులు సమాచారంతో మైనింగ్ పోలీస్ అధికారుల రంగ ప్రవేశం – జెసిబి తో సహా లారీలు సీజ్



**మంథని మార్చి 25( నినాదం న్యూస్)** ముత్తారం మండలం ఓడేడు మానేరు కేంద్రంగా ఇసుక రవాణా జోరందుకుంది. సిద్దిపేట నల్లగొండ జీడిమెట్ల భువనగిరి భూపాల్ పల్లి జిల్లాలకు చెందిన కొందరు ముఠాలుగా ఏర్పడి మానేరు కేంద్రంగా వినూతన పద్ధతిలో సాగిస్తున్నారు. అర్ధరాత్రి మొదలు తెల్లవారులు కోట్ల విలువైన ఇసుకను అక్రమంగా అమ్ముకుంటున్నారు. రైతుల పొలాల ఇసుక మేటన పర్మిషన్ తీసుకున్నామని చెప్పి రాత్రిపూట ఇసుకను ఏకంగా హైదరాబాద్‌అ కు ఆక్రమ రవాణా చేస్తున్న ఘటన ఆదివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు ఎస్ఐ మధుసూదన్ రావు కథనం ప్రకారం ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి రవీందర్ రావు తన పొలంలో ఇసుక మేటలు పోసిందని ఇసుకను తీసేందుకు మైనింగ్ అధికారుల నుంచి పర్మిషన్ తీసుకొచ్చారు. ఆ పర్మిషన్ అయిపోయినప్పటికీ రాత్రి వేళలో అక్రమంగా హైదరాబాద్ నుంచి లారీలు పిలిపించుకొని జెసిపి తో లారీలు నింపి ఇసుకను ఆదివారం రాత్రి తరలిస్తుండగా లారీ ఒక గుంతలో దిగబడడంతో ఆ లారీ బయటికి రాకపోవడంతో తెల్లారింది. దీంతో ఆ లారీ తో పాటు మరో రెండు లారీలు జెసిబి ని గుర్తించిన గ్రామానికి చెందిన రైతులు అక్రమ ఇసుక రవాణా ను గుర్తించి వెంటనే పోలీసులకు మైనింగ్ రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా ఉదయం వారు గ్రామానికి చేరుకొని జెసిబి తో పాటు మూడు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పర్మిషన్ పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రవీందర్రావు పై కూడా కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. మానేరు ఇసుకను హైదరాబాదుకు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న దళారులు గ్రామానికి చెందిన కొంతమంది దళారులు రైతుల పేరుతో మానేరు నుంచి నేరుగా లారీల హైదరాబాద్ కు రాత్రి వేళల్లో ఇసుకను తరలించి లక్షల్లో సంపాదిస్తున్నారు. ఒక్కో లారీకి హైదరాబాదులో దాదాపు లక్షపైన డిమాండ్ ఉండడంతో ఈ అక్రమ ఇసుక దందాను ఈజీగా ఎంచుకుంటున్నారు. గ్రామంలో అక్రమంగా మానేరు పై రోడ్డు పోయాగా అటు నుంచి ఈ లారీలను తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

## కాటేస్తున్న నీటి కాలుష్యం..

### కంటోన్మెంట్‌లో బురద నీరే తాగునీరు!



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** పేరుకు గ్రేటర్ హైదరాబాద్.. కానీ కదిలిస్తే ఎన్నో సమస్యలు కళ్ల ముందుంటాయి. ఏ సిటీకైనా కనీస వసతులతో పాటు మంచినీటి సౌకర్యం ముఖ్యం. కానీ గ్రేటర్ హైదరాబాద్ లో కొన్ని చోట్లా ఇప్పటికే జనాలు కలుషిత నీటిని తాగుతూ వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాల్లో ముఖ్యంగా రెండో వార్డులో తాగునీరు కలుషితమవుతుండటంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులకు బురద నీరే తాగునీరుగా మారింది. అయితే గత కొన్ని రోజులుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతుంది, దీంతో నీటి ద్వారా వచ్చే వ్యాధులు అనేకం నమోదవుతున్నాయని స్థానికులు చెబుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నీటి నాణ్యత సరిగా లేదని పలుమార్లు ఫిర్యాదు చేసినా శాశ్వత పరిష్కారం లభించలేదని, క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ (క్యూఏఅండ్టీ) విభాగం లేకపోవడమే ఇందుకు కారణమని స్థానికులు వాపోతున్నారు. ఎస్ సీబీ పంప్ హౌజ్ లకు హెచ్ ఎండబ్ల్యూఎస్ ఎస్ బీ నీటిని సరఫరా చేసిన తర్వాత నీటి నాణ్యత తనిఖీలు నిర్వహించడం లేదు. అయితే సిటీజనం తాగునీటి సమస్యను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. గన్ బజార్, రసూల్పురా, కారా?నాలోని పలు నివాస కాలనీలు ఇదే సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. 'ముఖ్యంగా కంట్మోనెంట్ లో తాగునీటి సమస్య అంతులేని సమస్యగా మారింది. ప్రతి ఐదు రోజులకు ఒకసారి సక్రమంగా నీటి సరఫరా జరగకపోవడమే కాకుండా నీటి నాణ్యత కూడా సరిగ్గా ఉండటం లేదు. కొన్నిసార్లు బురద నీరే వస్తోంది. అది కూడా దుర్వాసనతో ఉంటుంది అని కారా?నా నివాసి రమేష్ తన బాధను వ్యక్తం చేశాడు. "చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుండటం, కాలనీవాసులు అవి తాగుతుండటంతో చాలామంది వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నీరు తాగడానికి సరైంది కాదు అని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కలుషిత నీటిని తాగలేక వాటర్ క్యాన్లు కొనుగోలు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయా కాలనీవాసులు.

## వామపక్ష విద్యార్థి కూటమి జయకేతనం: ఏఐఎస్ఎఫ్ హర్షం

**- ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పు**
**- విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడానికి విద్యార్థి, యువత సిద్ధం కావాలి**
**- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్**



**కేసముద్రం మార్చి 25 (నినాదం న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలోని భారతదేశంలోనే అత్యున్నతమైన జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయ(జే ఎన్.యూ) విద్యార్థి సంఘ ఎన్నికల్లో విజయం సాధించి వామపక్ష విద్యార్థి కూటమి జయకేతనం ఎగురవేసిందని, ఈ తీర్పు మతోన్మాద శక్తులకి చెంపచెట్టు లాంటిదని రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కూడా అన్ని విద్యాసంస్థల్లోని విద్యార్థి లోకం మతోన్మాద విద్యార్థి సంఘాలను తరిమికొట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎన్ ఎ స్టాలిన్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల కోసం పోరాటం చేసే వామపక్ష విద్యార్థి కూటమికి జే ఎన్.యూ లో పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. జే ఎన్.యూ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ధనంజయ్, ఉపాధ్యక్షుడిగా అవిజిత్ ఘోష్, ప్రధాన కార్యదర్శిగా స్వాతి, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ సాజిద్‌లు ఘన విజయం సాధించారని తెలిపారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు తమ ఓటుతో బుద్ధి చెప్పారని, జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి విద్యార్థి, యువత సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ విద్యను పూర్తిగా ధ్వంసం చేసి, కార్పొరేట్ శక్తులకి రెడ్ కార్పెట్ వేయడం జరిగిందని, యూనివర్సిటీలలో విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతగా రుద్దుతున్నారని, 10 సంవత్సరాల బీజేపీ పాలనలో విద్యార్థి, యువతని మోసం చేస్తూ తన పాలన కొనసాగిస్తున్నారని, రాజ్యాంగబద్దమైన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. దేశ రాజకీయాల్లో జరిగే ఆర్థిక, సామజిక, రాజకీయ విషయాల్లో అన్యాయం జరిగే వాటిపై తమదైన శైలిలో స్పందించే జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటి విద్యార్థులు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఏబీవీపీ ని చిత్తుగా ఓడించారని ఈ సందర్భంగా తెలియజేసారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్తి లోకం జే.ఎన్.యూ విద్యార్థులు ఇచ్చిన తీర్పును ఆదర్శంగా తీసుకొని విద్య కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని విద్యార్థి, యువతకు అశోక్ స్టాలిన్ పిలుపునిచ్చారు.




## ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా?

**బ్రహ్మోత్సవాలలో పోలీసుల అత్యుత్సాహం - పాత్రికేయులపై జులం ప్రదర్శన**



**ధర్మపురి, (నినాదం న్యూస్):**"కనిపించే మూడు సింహాలు సత్యానికి న్యాయానికి ధర్మానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్" అని అదేదో సినిమా లో చెప్పినట్టు పోలీస్ అంటే ప్రజల్లో ఒక భద్రతా భావం కలుగుతుంది. జిల్లా స్థాయి పోలీసు అధికారులు సైతం నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని కింది స్థాయి వారికి సూచిస్తూ ఉంటారు. ఐనప్పటికీ కొంత మంది పోలీసుల ప్రవర్తన మాత్రం ఇంకా మారడం లేదు. ధర్మపురి లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల గురించి ముందస్తుగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్ అన్ని శాఖలకు సూచనలు చేసారు. పోలీసు శాఖ కూడా బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో తీసుకోవల్సిన బందోబస్తు విషయమై ఇతర శాఖా అధికారులతో స్థానిక నాయకులతో పలుమార్లు చర్చించారు. ఐనప్పటికీ కొంత మంది పోలీసులు అత్యుత్సాహంతో పాత్రికేయులను తోసివేసిన సంఘటన వలన మొత్తం పోలీసు వ్యవస్థ నే అభాసు పాలు అయ్యే పరిస్థితి నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి బ్రహ్మోత్సవాలలో సోమవారం కోనేరు లో తెప్పోత్సవ డోలోత్సవ సేవ జరుగు తుండగా వార్త కవరేజి కోసం స్థానిక సీఐ జారీ చేసిన పాస్ చూపించి ఒక విలేకరి లోపలికి వెలుతుండగా అక్కడ డ్యూటీ లో ఉన్న డిస్ట్రిక్ గార్డ్ పోలీసులు ( పాస్ చూపించినప్పటికీ) అడ్డుకోవడమే కాకుండా భక్తులందరి ముందు బలవంతంగా బయటకు తోసివేయడమే కాకుండా దురుసుగా ప్రవర్తించడం వలన ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రతీ సంవత్సరం బందోబస్తు నిమిత్తం బ్రహ్మోత్సవాలకు డ్యూటీకి వచ్చిన డిస్ట్రిక్ గార్డ్ పోలీ సులకు స్థానిక సీఐ ప్రత్యేకంగా పలు సూచనలు జారీ చేస్తారు. ఎప్పటిలాగే ఈ సారి సైతం పలు సూచనలు జారీ చేసినప్పటికీ ఒకరిద్దరు కనిపిం చని ఆ నాలుగో సింహమే మేము అన్న చందం గా అటు మహిళా భక్తులపట్ల , పాత్రికేయుల పట్ల దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాం శమైంది. ఇప్పటికైనా నిత్యం ప్రజల గురించి ఆలోచించే జిల్లా స్థాయి పోలీసు అధికారులు కలుగజేసుకొని పోలీసు వ్యవస్థ కు మచ్చ తెచ్చే ఇలాంటి కొందరిపై శాఖా పరమైన చర్యలు తీసు కుంటే తప్ప ఫ్రెండ్లీ పోలీసు అన్న పదానికి సార్థకత చేకూరుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



## విషాదం నింపిన హెూలీ

### వార్థా నదిలో స్నానానికి వెళ్లి నలుగురు యువకులు మృతి



**సిర్పూర్, మార్చి 25(నినాదం న్యూస్):** హెూలీ రంగుల పండుగను పురస్కరించుకుని ఒకరి మీద ఒకరు రంగులు పోసుకొని ఉదయం సందడి చేసిన యువకులు కొన్ని గంటల్లోనే అనంత లోకాలకు చేరుకోవడంతో ఆ కుటుంబాలలో తీవ్ర విషాదం నింపింది. కుటుంబ సభ్యులతో పొరుగువారితో స్నేహితులతో రంగులతో సందడి చేసిన యువకులు మండలంలోని తాటిపల్లి వద్ద గల వార్థా నదిలో స్నానానికి పెళ్లి వస్తారని ఎదురు చూసిన ఆ కుటుంబాలు వారి మరణ వార్త విని జీవించుకోలేకపోతున్నాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి సమీపంలోని వార్థా నదికి నదిమాబాద్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఉప్పుల సంతోష్(25), ఎలుముల ప్రవీణ్(23), ఆలం సాయి(22), పనాస కమలాకర్(22) మధ్యాహ్నం స్నానానికి వెళ్లారు. ఈత కోసం నదిలో దిగిన యువకులు నది లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక నదిలో మునిగి మృతి చెందారు. ఆ సమయంలో నది ఒడ్డున ఉన్న వారి మరో స్నేహితుడు సంతోష్ కు ఈత రానందన సమీపంలో ఉన్న వారిని సహాయం చేయాలని పరిగెత్తుకుంటూ వెళ్ళాడు. స్థానికులు వచ్చేలోపు తన తోటి వాళ్లు నీట మునిగిపోయారని సంతోష్ వాపోయాడు. కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్సై మధుకర్ సంఘటన స్థలాన్ని సందర్శించి నదిలో మునిగిన మృతదేహాలను వెలికి తీశారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ కరుణాకర్ హుటాహుటిన తాటి పెల్లికి చేరుకొని సంఘటన స్థలంలో జరిగిన విషాదాన్ని గురించి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

**నదిమాబాదులో విషాదం** ...మండలంలోని నదిమాబాదులో నలుగురు యువకులు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాలుగు కుటుంబాలలో తీరని శోకం మిగిలింది. అలం సాయి డిగ్రీ చదువుతున్నాడు. కుమారుని మృతితో తల్లిదండ్రులు శంకర్ దేవమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఉప్పుల గురుపాదం శంకరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. ఉప్పల సంతోష్ ఇంట్లో చిన్నోడు కాగా ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఎలుములే ప్రవీణ్ కు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అతనికి భార్య , కుమారుడు వేదాన్ష్ ఉన్నారు. పనస వసంత్ లక్ష్మి ల పెద్ద కుమారుడు కమలాకర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. సంపాదించే కొడుకు నీటిలో మునిగి అకాల మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో అయిన వాళ్లను పోగొట్టుకొన్నామని, వారు ఇక లేరని తలుచుకుంటూ బంధువులు గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## చెరువులో పడి బాలుడి మృతి

**నర్సింహులపేట, మార్చి 25 :** హెూలి ఆడి స్నానం చేయడం కోసం చెరువులో స్నానం చేసేందుకు వెళ్లి బాలుడు మృతి చెందిన విషాదకర ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో రామన్నగూడెం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన అబ్బోరి వినోద్ రెడ్డి కుమారుడు రిత్విక్‌రెడ్డి(10) మండల కేంద్రంలోని సాయికృష్ణ హైస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. హెూలీ పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి రంగులు చల్లుకున్నారు. అనంతరం స్నానం చేసేందుకు గణేశ్ చెరువు వద్దకు వెళ్లాడు. రంగులు కుడుక్కుంటుండగా కాలు జారి చెరువులోని గుంతలో పడిపోయాడు. దీంతో అతని స్నేహితులు భయంతో వచ్చి గ్రామంలో చెప్పడంతో గ్రామస్తులు అక్కడికి వెళ్లి చూసేసరికి రిత్విక్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

### భార్య కాపురానికి రావడం లేదని భర్త బలవన్మరణం



**రాజన్న సిరిసిల్ల :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ అంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ గూడూరి సాగర్ (28), అదే కాలనీకి చెందిన అనూష అనే అమ్మాయిని ఐదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత అత్తవారి ఇంట్లోనే నివాసం ఉంటూ జీవనం సాగించాడు. అయితే, కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తడంతో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమంలో అనూషను రావాలని కోరగా, ఆమె రాకపోవడంతో, ఆదివారం రాత్రి సమయంలో సాగర్ తన తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. వారంతా రాత్రి సమయంలో నిద్రలో ఉండగా సాగర్ చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సంపాదకీయం

## ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ!

మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడోచోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధికి దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించు కోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచివేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించుకుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకుంన్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పురాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది.నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది. సిఎం జగన్ తీరును తప్పుపట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతులు కాని, నాయకుల కానీ లేకుండా పోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు... అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు.. కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు. రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు. రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడురాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుం దన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది. సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్వాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అమోయమయ సునామీలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం ద్వారా ఓ ఉన్నత లక్ష్యాన్ని విస్మరించింది. మంత్రులు, అధికార పార్టీ నాయకులు తమ ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం రేపారు.ఈ క్రమంలో ఐదేళ్లపాటు ప్రచారంతో రాజధాని మరుగున పడిరది. మరి రేపటి ఎన్నికల్లో జగన్ చెప్పే మాటలను ప్రజలు ఎలా తీసుకుంటాన్నది చూడాలి.

# యువ ఓటర్లు ఎటువైపో..!

మన దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగినది. ఈ ఎన్నికలలో సుమారుగా 97 కోట్ల మంది ఓటర్లు, 10.5 లక్షల పోలింగ్ కేంద్రాలు, 55 లక్షల ఈవీఎంలు, కోటిన్నర మంది సిబ్బంది ఈ ప్రజాస్వామ్య క్రతువులో పాల్గొనాల్సి ఉంది. ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్యంలో జరిగే ఈ మహా క్రతువు(ప్రక్రియ)లో రాజకీయ పక్షాలు, ఎన్నికల సంఘం, ప్రజా మీడియా, ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, అందరికంటే ఎక్కువగా "ఓటర్లు" నిజాయితీగా ఆత్మ పరిశీలన చేసుకోవలసిన సందర్భం ఇది. పరస్పర దూషణలు, తిరస్కారాలే నయా ఎన్నికల ప్రచార సరళిగా మారిన వేళ తమ ప్రాధాన్యాల ప్రాతిపదికన ఏ పార్టీకి ఓటు వేయాలో ప్రజలే నిర్ణయించుకోవలసి ఉంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్ పథకాలను రూపొందిస్తూ మేనిఫెస్టోలను వండి వార్చుచున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ "గ్యారంటీ"ల పేరుతో ప్రజల ముందుకు వస్తున్నాయి. మన దేశంలోని యువ ఓటర్లు, మహిళా ఓటర్లకు గాలం వేసి ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్రంలో అధికార పీఠం దక్కించుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడినాయి.1.ఎన్డీఏ కూటమికి బిజెపి, 2.ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీలు నాయకత్వం వహిస్తున్నాయి. ఎన్నికలు చేరువవుతున్న వేళ శాయ శక్తులా తమ తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయి. ఎన్డీఏ కూటమి సబ్సిడీలు, పథకాలకు మోడీ గ్యారంటీ అంటూ, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ యువతకు ఐదు గ్యారంటీల హామీ ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటున్నాయి. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ. 8,500 స్టైఫండ్ తో సంవత్సరం పాటు అప్రంటీస్ షిప్ అందిస్తామంటుంది. నియామక ప్రక్రియలో పారదర్శకత, సామాజిక భద్రత కల్పిస్తాం అంటున్నాయి. ఐదువేల కోట్ల రూపాయలతో యువరోష్నీ పేరిట జాతీయ నిధిని ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో స్టార్టప్ల ఏర్పాటు, సైనిక దళాలలో నియామకాల కోసం మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిని "అగ్ని వీర్" పథకాన్ని రద్దు చేస్తాం అంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనపై ప్రధాన దృష్టి సారించినట్లు ఈ హామీలను బట్టి అర్థమవుతుంది. ఉపాధి, ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత విదేశాలకు వలస వెళ్ళడం నివారించబడాలనే ఉద్దేశం కనిపిస్తుంది. బతుకుదెరువు కోసం ప్రాణాలకు తెగించి వివిధ దేశాలలో యుద్ధ సమయాల్లో యుద్ధ భూమికి వెళ్లేందుకు సైతం యువత సిద్ధమవుతుండడం చూస్తుంటే దేశంలో నిరుద్యోగం తీవ్రత ఎంతగా పెచ్చరిల్లిందో తెలియజేస్తుంది. ప్రభుత్వానికి ఇదొక ప్రమాద హెచ్చరిక లాంటిది.

ఇలా దేశంలో నిరుద్యోగం నానాటికి పెరిగిపోవడంపై ప్రపంచ నివేదికలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 2022లో భారత్ లోని యువతలో నిరుద్యోగం 23.22శాతంగా ఉంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్ల కంటే అది ఎక్కువ. 2022లో దేశంలోని యువతలో నిరుద్యోగ రేటు 45.4% గా ఉందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ అంచనా వేసింది. దేశంలో నిరుద్యోగ రేటు (7.5%) కంటే ఇది ఆరు రెట్లు అధికం. ప్రభుత్వ నివేదిక కూడా నిరుద్యోగ సమస్యను ఎత్తి చూపుతుంది. పట్టణ ప్రాంతాలలో 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగ రేటు 17.3% గా ఉన్నదని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (2023జూలై-సెప్టెంబర్) తెలిపింది. అధికారిక నిరుద్యోగ రేటు 6.6% కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. అలాగే గత సంవత్సరం ఆగస్టులో విడుదలైన లోకనీతి సి ఎస్ డి ఎస్ సర్వే ప్రకారం 15-34 సంవత్సరాల వయస్సు భారతీయుల్లో 36% మంది తమను వేధిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగమే అని తెలిపారు. నిరక్షరాస్యుల్లో 27% నిరుద్యోగం ఉంటే, పట్టభద్రులు ఆపై విద్యను అభ్యసించిన వారిలో అది 40 శాతంగా ఉంది.

ఈ సంవత్సరం కొత్తగా ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకొని తొలిసారి ఓటు వేస్తున్న యువతపై అన్ని పార్టీలు దృష్టి కేంద్రీకరించాయి. పశ్చిమబెంగాల్ లో 1.13మిలియన్లు, ఒడిస్సాలో 0.75 మిలియన్లు, మహారాష్ట్రలో 1.02 మిలియన్లు, కేరళలో ౦.17 మిలియన్లు, బీహార్ లో 0.78 మిలియన్లు, ఆంధ్రప్రదేశ్ లో 0.53 మిలియన్లు, కర్ణాటకలో 1.03 మిలియన్లు, తమిళనాడులో 0.53 మిలియన్ల మంది ఓటర్లు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇరు కూటములు తమ ప్రచారంలో యువతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వారిపై వరాల జల్లు కురిపిస్తున్నాయి. కానీ నిరుద్యోగ సమస్యతో విసిగి వేసారిన యువత దేశంలో అనేక చోట్ల, అనేక సార్లు, అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. వీటి ఫలితంగా నిరుద్యోగ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఏకంగా నిరుద్యోగులు పార్లమెంటు ముందే ప్రభుత్వం దృష్టికి వచ్చేలా అనేక నిరసనలు, ఆందోళనలకు దిగినారు. ఇలా దేశంలో నిరుద్యోగమే ప్రధాన సమస్యగా మారి యువత జీవితాలు "రెంటికి చెడ్డ రేవడిలా" మారుతున్నాయి. ఒకవైపు దేశంలో అధిక ధరలు, ఇంధన ధరలతో బతుకు గడవడమే కష్టంగా మారుతున్నది. దేశంలో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని అనేక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. పాతికేళ్ల లోపు పట్టభద్రులు 42% నిరుద్యోగులేనని అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం నివేదించింది. ఈ ఆర్థిక అసమానతల్లో ఇండియా అమెరికానే మించిపోయిందన్న విశ్లేషణలు ఉన్నాయి. నిత్యవసరాల ధరల దెబ్బకు సగటు జీవితాల ఇంటి బడ్జెట్ తలకిందులౌతున్నది. ఈ పరిస్థితుల్లో రైతులు, మహిళలు, యువత, నిరుపేదల ఓట్లే లక్ష్యంగా రెండు కూటములు గ్యారెంటీల పేర్లతో ముందుకు వస్తున్నాయి. సమాజంలోని భిన్న వర్గాలకు న్యాయం చేస్తామంటూ ముందుకు వస్తున్నాయి. ఇలా ఓట్లు పొందుటకు ప్రచార ఆర్భాటాలు, హామీలు, తాయిలాలతో వస్తున్న పార్టీల గతం, వర్తమానం బేరీజు వేసుకొని ఓటర్లు విచక్షణతో స్పందించాల్సిన తరుణమిది. భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. భారతీయ యువత, పౌర సమాజం ఓటింగ్ యంత్రాల్లో నిశ్శబ్ద విప్లవం సృష్టించాలి. చీకట్లను చెండాడి ప్రగతి వేకువకు తూర్పు దిక్కు సూర్యోదయంలా.. భారత ప్రజానీకం గెలవాలి..

**మేకిరి దామోదర్**
*వరంగల్*



# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్**
**సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ జరిగింది.ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన సన్మాన సభలో రాజకీయాల్లో ఎలా ఎంట్రీ ఇచ్చారో కూడా మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. తన తండ్రి శ్రీపాదరావు మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. తన తల్లి జయశ్రీ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినట్టు చెప్పారాయన. కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించాలంటే చాలా సహనం ఉండాలని.. మంథని ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. తనకు గన్‌మెన్‌ను తొలగించినా.. భయపెట్టే ప్రయత్నం చేసినా.. వెనకడుగు వేయలేదన్నారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిగానే పని చేశానని చెప్పారు. హౌస్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, నడిపెల్లి వేణుగోపాల్‌రావు, ఇనుగాల భీమారావులు మంత్రికి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సభలో మాజీ ఎంపీ సుగుణ కుమారి, వైదిక సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేల కోసం ఎమ్మెల్యేల క్వార్టర్లలోని డిస్పెన్సరీలతోపాటు అన్ని ఆసుపత్రుల్లో చికిత్సకు అనుగుణంగా మెడిసన్ సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యేలు రాజేశం గౌడ్, ఆంజనేయులు, సత్యనారాయణ గౌడ్‌తోపాటు పలువురు నిన్న (ఆదివారం) మంత్రిని ఆయన ఆఫీసులో కలిశారు. మెడిసిన్ సరఫరాలో కొరతను తీర్చాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు వెంటనే స్పందించారు. మెడిసిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# 17న భద్రాద్రి కళ్యాణోత్సవం

**అందుబాటులోకి టిక్కెట్లు**

భద్రాచలం : దక్షిణాది అయోధ్య భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వచ్చే నెల 17న శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన సెక్టార్ టికెట్లను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. నవమి రోజు ఉభయ దాతల టికెట్ రుసుము రూ.7,500 కాగా దీనిపై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. అదేవిధంగా రూ.2500, రూ.2000, రూ.1000, రూ.300, రూ.150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. ఏప్రిల్ 18న పట్టాభిషేక మహోత్సవం సెక్టార్ టికెట్ల ధరను రూ.1500, రూ.500, రూ.100గా నిర్ణయించారు. వీటిని కొనాలనుకునే వారు భద్రాది టెంపుల్ తెంగాణ ఇన్ అనే వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని అధికారులు తెలిపారు. కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకునే వెసులుబాటునూ కల్పించారు. దీనికోసం రూ.5 వేలు, రూ.1116 టికెట్లనూ వెబ్‌సైట్‌లో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వెల్లడిరచారు. కాగా, సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయం తానీషా కల్యాణ మండపంలో తమ ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాలని చెప్పారు.

## నేను నిజాన్ని

ఇక్కడ నీతి మీదనే
అత్యంత నిందలుంటాయి.
ఇక్కడ న్యాయం మీదనే
నిషేధాలు ఉంటాయి.
ఇక్కడ మంచి మీదనే
హింసలుంటాయి.
ఇక్కడ పద్ధతిమీదనే
అనవసరపు హేళనలుంటాయి.
ఇక్కడ మానవ విలువలె
శూన్యాలూ చేయబడుతాయి.
ఇక్కడ నిజం మీదనే
అత్యంతగా రాళ్లు వేయబడుతాయి.
ఇక్కడ రంకు మీదనే
సన్మానాలు చేయబడుతాయి
ఇక్కడ అన్యాయం మీదనే
అవార్డ్ లు ఇయ్యబడుతాయి.
ఇక్కడ ఆరాచాకల మీదనే
పదవులు పొందబడుతాయి.
ఇక్కడ దోపిడీ మీదనే
దొరతనంగా పేరుగాంచబడుతాయి.
ఇక్కడ వ్యక్తిత్వం గుణం పక్కన నెట్టి
కులం డబ్బు మాత్రమే గెలిపించబడుతాయి.
ఇక్కడ కష్టపడేటోళ్లే బానిసలవుతారు
దోచుకునేటోడే యజమానులు అవుతారు.
ఇక్కడ రక్షించేటోళ్లే భక్షిస్తారు
ఇక్కడ సేవ పేరు మీదనే పీక్కుతింటారు..
ఇక్కడ కలుషితం ఖతర్నాక్ గా పేరొందుతోంది
స్వచ్ఛత తుప్పుపట్టినది గా మిగులుతుంది.
ఇక్కడ నోట్లు చిల్లర ఐనాయి.
చిల్లర నోట్లు ఐనాయి అంతే.


దేవరాజ్ లింగంపల్లి

(ఆధ్యాత్మిక చింతన )

# హోలీ పండగతో వసంతాగమనం

## రంగులు చల్లుకోవడలో ఆనందం

**హైదరాబాద్ :** వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోలీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు.



## ఘనంగా వినయ్ ఇంట హెూలీ సంబురాలు



**మల్కాజిగిరి, మార్చి 25 (నినాదం న్యూస్):**
హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం వికలాంగులకు పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ ఇంట హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ ప్రతి ఇంటా ఆనందాల హరివిల్లు విరియాలని రంగురంగుల తో సంతోషాలు జీవితాల్లో నింపాలని, కులమతాలకు ప్రతీకగా నిలిచే పండుగ హెూలీ అని, హెూలీ పండుగను పిల్లలు, పెద్దలతో కలిసి హెూలీ సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## సందడి సందడిగా రంగుల పండుగ..



**కాప్రా, మార్చి 25(నినాదం న్యూస్) :**
హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం చర్లపల్లి డివిజన్ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ లోని పిల్లలు, పెద్దలు, సందడి సందడిగా రకరకాల రంగులతో హెూలీ పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూలీ పండుగ వేడుకలను ఈసారి పిల్లలతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని, ఆనందాల హరివిల్లు విరియాలని మన యొక్క జీవితాలు కూడా రంగురంగులతో సంతోషాలతో నింపాలని కోరుకుంటూ, ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూర అరుణ్ కుమార్, కూర షర్మిష్ఠ, గుంతోటి శ్రీవల్లి, జె రజిత, సోను, లక్కీ, చిన్ను, చింటూ, నాని, తన్షి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలతో ఎమ్మెల్యే "హెూలీ సంబరాలు".



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):**
హెూలీ పండుగ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల మధ్య నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద హెూలీ సంబురాలు హెూరెత్తించాయి. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కుల సంఘాల నాయకులు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ను కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ జీవితంలోని సుఖ,దుఃఖాలు, మంచి, చెడు వంటి లక్షణాలు సప్తవర్ణాలకు ప్రతీక అన్నారు. హెూలీ పండుగ అనంతరం ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేతలు



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):**
జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బీబీ పాటిల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానందకు శుభకార్యాలకు హాజరుకావాలని ఆహ్వానాలు, వినతులు



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించగా మరికొందరు కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# కార్మికోద్యమ నేత కామ్రేడ్ పొట్లూరు నాగేశ్వరరావును స్మరించుకుందాం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్‌బోస్




**కాప్రా, మార్చి 25(నినాదం న్యూస్):**
కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన కార్మికోద్యమ నేత కామ్రేడ్ పొట్లూరు నాగేశ్వరరావు ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ పొట్లూరు నాగేశ్వరరావు 15వ వర్ధంతి సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ కాప్రా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో పొట్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలపాటు కార్మికుల హక్కుల కొరకు నిరంతరం ఉద్యమించిన నేత కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వరరావు అని అన్నారు. పొట్లూరి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, ఎపి కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా, ఎపి రిగ్స్ టెక్నికల్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షునిగా, ఎపి ప్రభుత్వం ముద్రణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అనేక రంగాలైన ఆటో వర్కర్స్ యూనియన్, సినిమా వర్కర్స్ యూనియన్, హెూటల్ వర్కర్స్ యూనియన్, కార్పెంటర్స్, ఇండస్ట్రియల్ వర్కర్స్, హమాలి వర్కర్స్ తదితరంగాల కార్మికులను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్రస్థాయి సంఘాల ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. కనీస వేతన బోర్డు సభ్యులుగా 1991 నుండి 1999 వరకు కొనసాగుతు వివిధ రంగాలలో పనిచేస్తున్న షెడ్యూల్ అఫ్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు వేతనాలు ఇప్పించడంలో కృషి చేశారన్నారు. 1974 లో దేశవ్యాప్తంగా జరిగిన రైల్వే కార్మిక సమ్మెలో పాల్గొని అరెస్ట్ కాబడినారన్నారు, 1978 లో ఐడిపిఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా, బిహెచ్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారన్నారు. నాగేశ్వరరావు నిస్వార్ధంగా ప్రజాసేవలో తన జీవితాంతం కార్మిక శ్రేయస్సు కొరకు, హక్కుల కొరకు ఉద్యమించిన మహానేత ఆశయ, లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని మున్ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, కె. ధర్మేంద్ర, సీపీఐ నేతలు నర్సింహా, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి తైక్వాండో అకాడమీ ఛాంపియన్‌షిప్ ఆటల పోటీలు నిర్వహణ



**మల్కాజిగిరి, మార్చి 25 (నినాదం న్యూస్):**
నారాయణగూడ మార్వెల్ కన్వెన్షన్ సికింద్రాబాద్ లో పోటీలు నిర్వహించడం జరిగినది ఇందులో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది విజేతలై అయినటువంటి విద్యార్థులకు ఓల్డ్ నేరేడ్ మెట్ లోని అంబేద్కర్ భవన్ లో బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా ఆరు గోల్డ్ మెడల్స్, రెండవ బహుమతి మూడు సిల్వర్ మెడల్స్ ఎనిమిది కాపర్ మెడల్స్ లను విద్యార్థులు గెలవడం జరిగినదని కోచ్ జగదీష్ బాబు, మహిళా కోచ్ కీర్తి దేవేందర్ లు తెలిపారు. అనంతరం పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పిఎస్ శ్రీనివాస్, అంబేద్కర్ భవన్ కార్యవర్గ సభ్యులు ఎలిమెల జ్ఞానేశ్వర్, పర్శ శ్రీనివాస్, మద్దెల సుధాకర్, గంగాధరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్‌కు పలువురి హెూలీ శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):**
హెూలీ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె..యం. ప్రతాప్ ను తన నివాసంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎస్ఎఫ్ఎ లు మర్యాదపూర్వకంగా కలిసి హెూలీ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు చిట్యాల శివకుమార్, రస్తాపురం రవీందర్, వంగాల గణేష్, ప్రవీణ్, మొగులయ్య, అనిల్, బాపు గారి రవికుమార్, సంపత్ కుమార్,స్వామి దాస్, మల్లేష్ యాదవ్,శ్యామ్, శివరామకృష్ణ,జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా అన్నదాన వితరణ





**మల్కాజిగిరి, మార్చి 25(నినాదం న్యూస్):**
ఉత్తర నక్షత్రాన సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా, మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో శ్రీధర్మశాస్త్ర సేవా సమాజం ఆధ్వర్యంలో జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం సభ్యులు ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు, సక్కురి భాస్కరరావు, రవికుమార్, వెంకటేష్ ,విగ్నేష్ గౌడ్, గోల్డ్ శీను, రవికుమార్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్ లా సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజం ప్రతినిధులు, ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్, అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు, సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్, వెంకటరమణ, విగ్నేశ్వర్ గౌడ్, సురేష్, శ్రీధర్, జనగే అశోక్, అప్పాల శ్రీనివాస్, మధు గౌడ్, నాగరాజ్, తో పాటు మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కృష్ణ, మహేష్ , జగన్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా అయ్యప్ప పడిపూజ



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 6 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ న్యూ వివేకానంద నగర్‌లో అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర భక్తమండలి సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 4 సంవత్సరాలుగా పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు





- 25 సంవత్సరాలుగా కళ్యాణ వేదిక
- ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న మెగా బ్రాహ్మణ వేదిక
- కాప్రా నగర బ్రాహ్మణ సేవా సమాఖ్య సభ్యులు

**మల్కాజిగిరి, మార్చి 25(నినాదం న్యూస్):**
30 సంవత్సరాలుగా జంటనగరంలో బ్రాహ్మణ సేవలో ముందు ఉందని కప్రా నగర బ్రాహ్మణ సేవా సమాఖ్య సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు పేద బ్రాహ్మణ విద్యార్థులకు సం" కు 3 లక్షలు దాకా ఉపకార వేతనాలు అందించడం జరిగిందని, అదే స్పూర్తితో "బ్రాహ్మణులకు..బ్రహ్మణులతోనే వివాహాలు జరగాలనే" లక్ష్యంతో గత 25 సం లుగా 'కళ్యాణ వేదిక"పేరిట ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 న మెగా బ్రాహ్మణవేదిక నిర్వహిస్తూ ఇప్పటివరకూ 5 వేలకు పైగా వివాహాలకు కళ్యాణ వేదిక అయింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఒక వెబ్సైట్ www.kalyaanavedika.co.inను ప్రారంభించి నమోదు చేసుకున్నవారికి ఒక సంవత్సరం మా సేవలు అందించడంతో ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన మెగా బ్రాహ్మణ వివాహ వేదిక (రజితోత్సవ..25 వ సంవత్సరం) బృందావన్ గార్డెన్స్ ఆనందబాగ్ %ఇ% రోడ్స్ మల్కాజిగిరి హైద్రాబాద్ నందు ఉ.9 నుంచి 5 గం వరకూ నిర్వహించబడుతుందని, వివరాలకు 9985795760 ను ఏప్రిల్ 5 వ తేదీ లోపు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఓ ఎస్ ఆర్ శర్మ, వి రాంబాబు, కె కె బి ఏ శర్మ, వాసుదేవయరావు, వేణుగోపాలరావు, ఆర్ కే మూర్తి, ఎస్ ఎన్ చారి, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై కత్తితో దాడి

**జగిత్యాల, మార్చి 25(నినాదం న్యూస్):**
జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామంలో హెూళి పండుగ సందర్భంగా రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. హెూళి వేడుకలలో ప్రకాశ్ అనే యువకుడు కోడిగుడ్డు విసరటంతో పక్కంటి రిషి అనే యువకుడి ఇంటిపై పడింది.దీనితో గడ్డు విషయంలో వాగ్వాదం చోటుచేసుకోగా, రిషి పై ప్రకాశ్ దాడి చేశాడు. జరిగిన ఘర్షణంలో ప్రకాశ్ కొడవలితో రిషి తల్లి రమపై దాడి చేయటంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా, ఆసుపత్రి వైద్యులు వైద్యాన్ని అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానికంగా విచారించిన జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపి బండి సంజయ్‌కుమార్ హెూలీ ధూంధాం

- మోటారు బండి ఎక్కి గల్లీగల్లీ తిరుగుతూ చిన్నారులతో ఆడుతూ పెద్దలకు రంగులు పుస్తూ పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలతో హెూలీ సంబురాలు



**కరీంనగర్, మార్చి 25(నినాదం న్యూస్ ):**
హెూలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హెూలీ సంబురాలు జరుపుకున్నారు.ఇక చిన్నారులు, స్కూల్ విద్యార్థులో హులీ వేడుకల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులకు సైతం రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, హిందూ బంధువులందరికీ హెూలీ పర్వదిన శుభకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హెూలీ పండుగ పిల్లలు, పెద్దలుసహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## యువకుడిపై బీర్ బాటిల్ తో దాడి

### -కేసు నమోదు చేసిన జమ్మికుంట పోలీసులు



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి వంశీ అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన రాచపల్లి వెంకటేష్ అనే యువకుడు బీర్ బాటిల్ తో దాడి చేయగా వంశీ తలకు గాయాలైనట్లు వంశి తండ్రి సిరిసేటి వెంకట మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి వంశీ నాగంపేట గ్రామంలోని వైన్ షాప్ వద్దకు బీర్ల కోసం వెళ్లగా అక్కడే ఉన్న విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి వెంకటేష్ అనే వ్యక్తి పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని వంశీ పై రాచపల్లి వెంకటేష్ బీర్ బాటిల్ తో దాడి చేసి గాయపరిచినట్లు తెలిసింది. వెంటనే గాయపడ్డ వంశీని పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకువెళ్లి వైద్యం చేయించాక డాక్టర్లు తలకు కుట్లు వేసినట్లు గాయపడ్డ వంశీ తండ్రి వెంకట మల్లయ్య తెలిపారు.

## హెూలీ వేడుకల్లో విషాదం

### -బావిలో యువకుడు గల్లంతు

**జగిత్యాల, మార్చి 25(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో హెూలీ పండుగ సందర్భంగా విషాద సంఘటన చోటు చేసుకుంది. నాగేష్ (20) అనే యువకుడు గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానిక ఈతగాల్లతో యువకుని కోసం గాలిస్తున్నారు.

## గోటి తలంబ్రాలను అందించిన చిమ్మపూడి వాసులు



**ఖమ్మం మార్చి 25, ( నినాదం న్యూస్):**
గోటితో వలిచిన తలంబ్రాలను భద్రాచలం దేవస్థానం అధికారులకు తుమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోసోమవారం అందించారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో గత నెల రోజులుగా లక్ష్మి నరసిహస్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి సందర్భముగా గోటి తలంబ్రాలను వలచటం జరిగినది ఇట్టి తలంబ్రాలను గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వరావు గారి అధ్వర్యంలో భద్రాచలం రాముల వారి గుడి చేర్చి అర్చకులకి అండచేయటం జరిగినది. ఈ సందర్భంగా వారిని వేదమంత్రాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాదె వెంకటరెడ్డి గారూ కాళంగి వీరబాబు గారు పోతరాజు ఉపిందర్ గాడిచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు

## రంగుల కేళీ.. హోలీ వేడుకలు



**ఆళ్లపల్లి మార్చి 25 నినాదం న్యూస్:**
హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా సోమవారం చిన్నారులు, యువతి యువకులతో సహా ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల నడుమ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు తెల్లవారుజామునుండే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ మిత్రులంత ఒక బృందంగా ఏర్పడి తమ మిత్రుల ఇళ్లకు వెళ్లి వారికి రంగులు పూసి సరదాగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు


## ఉత్సాహంగా హోలీ సంబరాలు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 25 (నినాదం న్యూస్ ):**
జిల్లా వ్యాప్తంగా హోలీ పండుగ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పలు సంఘాల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి చిన్నపిల్లలు యువకులు రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు రంగులు జల్లుకుంటూ కేరింతలతో గడిపారు. ఆదివారం రాత్రి వివిధ రకాల కట్టెలు సేకరించి పలు వీధుల్లో కామ దాహం చేశారు. సాంప్రదాయ రంగులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వివిధ కాలనీ కు చెందిన వేణుగోపాల్, రాఘవేందర్, విద్యాసాగర్, అభిషేక్, శివ సాయి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ సందర్భంగా వివిధ వేషధారణతో డప్పు చప్పులతో వీధుల్లో తిరుగుతూ పండగను జరుపుకున్నారు.



## ఫ్యాన్‌కు ఉరేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**మణుగూరు మార్చి 25 ( నినాదం న్యూస్) :**
ఇంటర్ చదువుతున్న విద్యార్థి స్థానిక ఉరేసుకొని అనుమా నాస్పదంగా మృతి చెందిన సంఘటన మణుగూరు పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది. మణుగూరు జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న శ్రావణ్ కుమార్ (19) ఇంట్లో ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం ఫ్యాన్ కి ఉరేసుకొని మృతి చెందాడు. మృతికి కారణాలు తెలియ రాలేదు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి నట్లు పోలీసులు తెలిపారు. శ్రావణ్ కుమార్ మృతిపై గ్రామస్తుల్లో కాలేజీ విద్యార్థుల్లో తీవ్ర అనుమానాలు చోటుచేసుకున్నాయి విచారణ అనంతరమే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాల నుంచి సమాచారం. శవానికి పంచినామా నిర్వహించి శివ పరీక్షల కోసం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# మణుగూరులో ఘనంగా హోలీ సంబరాలు

- రంగులతో కేరింతలు కొట్టిన యువకులు
- మహిళలతో వీర తిలకం దిద్దించుకున్న ఎమ్మెల్యే





**మణుగూరు మార్చి 25 ( నినాదం న్యూస్) :** మణుగూరులో హోలీ సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంబరాలను పురస్కరించుకొని యువకులు సాంప్రదాయబద్ధంగా బైకులపై ఊరేగుతూ ఒకరినొకరు కరచాలని చేస్తూ రంగులు చల్లుకున్నారు. మరికొందరు యువకులు భారతీయ జెండాను చేపట్టి బైకులు పై ఊరేగింపుగా వెళుతూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హిరణ్యకశిపుడు అనే రాక్షసుడు చెల్లెలు కాలిక మంటలో పడి కాలిపోవడం హోలీ కి సాంప్రదాయంగా నిలిచిపోయింది. సాంప్రదాయంగా నిర్వహించే ఈ హోలీ పండుగను మహిళలు సైతం వేకు జామినేసి రంగులు చేత బూని ఒకరినొకరు చల్లుకుంటూ సంబరాల్లో పాల్గొన్నారు. హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు కూడా ముందుకు రావడంతో యువతకు అడ్డు అదుపు లేకుండా పోయింది. రంగులు ఉపయోగించడంలో సాంప్రదాయ పద్ధతులను ప్రమాదకరమైనటువంటి రంగులను వాడకుండా ఉండేవిధంగా యువతకు సూచించడంతో ఈసారి హోలీ సంబరాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో పోలీస్ సంబరాలు: స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు మహిళా మణులు మధ్య హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హోలీకి ప్రత్యేకగా మహిళలు ఎమ్మెల్యేకు వీర తిలకం దిద్దుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కూడా వారికి శు భాకాంక్షలు తెలుపుతూ రంగులతో స్వాగతం పలికారు. మణుగూరు పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బంది అధికారులు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చెడు నుంచి మంచి గెలుపే హోలీ కి నిర్వచనం అంటూ పోలీసులు ఒకరినొకరు కరచాలని చేసుకుంటూ రంగులతో ఆనందోత్సవాల మధ్య హోలీ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ హోలీ సంబరాలతో ప్రజలతో సత్సంబంధాలు అవినాభావ సంబంధాలు మెరుగుపడతాయని పోలీసులు ఈ సందర్భంగా సంబరాలు నిర్వహించుకున్నారు. చెడుని పారదోలే మంచిని సూచించడమే హోలీ ప్రధాన ఉద్దేశం అని అందుకోసమే ఈ హోలీ సంబరాలు సమాజంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారి భావన. హోలీ పండుగ సందర్భంగా మణుగూరులో వ్యాపారస్తులు షాపులు బంద్ చేసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు సింగరేణి ఉద్యోగులు సైతం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు హోలీ సందర్భంగా ఈ రంగుల చల్లుకోవడంతో అక్క చెల్లి అనే సోదర భావం మరింత మెరుగుపడే అవకాశం ఉందని వారి భావన. వ్యక్తుల మధ్య ఉండే విభిన్న భావాలు తొలగిపోయి సోదర భావం అందరూ కలిసి మెలిగే విధంగా హోలీ పండుగ సూచిక ఇక్కడ ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు.

# హోలీ సంబరాల్లో అపశృతి





- గోదావరిలో మునిగిపోతున్న యువకులను కాపాడిన పోలీసులు

**మణుగూరు మార్చి 25 ( నినాదం న్యూస్) :**
హోలీ సంబరాలు అధిక ఆనంద ఉత్సవాలతో పరిస్థితి దారి తప్పి అధిగమించి అపశృతికి అవకాశం ఇచ్చింది. సంబరాల్లో పాల్గొన్న యువకులు రంగులతో ఆడుకుని చెంతనే ఉన్న గోదావరి నదిలోకి స్థానాలకు వెళ్లిన యువకులు. స్థానాలు చేస్తూ చేస్తూ నదిలోతును గమనించక లోపలికి వెళ్లడంతో నదిలో ఉన్న సుడిగుండంలో చిక్కుకున్నారు. నదీ ప్రవాహంతో కొట్టుకుపోతున్న యువకులు ఆర్తనాదాలు చేయడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టే బుల్స్ వినయ్, సనై అని ఇద్దరు కానిస్టేబుళ్లు వెంటనే పరిస్థితిని గమనించి అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి నదిలోకి ఈదుకుంటూ వెళ్లి నదిలో మునిగిపోతున్న ముగ్గురు యువకులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకుని వచ్చారు. వారు మునిగిపోతున్న యువకు లు నదిలో నీరు తాగి ప్రమాదకర పరిస్థితులు ఉండగా వారిని కడుపుపై ఒత్తిడి నిర్వహించి త్రాగిన నీరు కట్టించారు దీంతో ఆ యువకులు మామూలు పరిస్థితికి వచ్చారు. అనంతరం ఆ ముగ్గురు యువకులను మణుగూరు పోలీస్ స్టేషన్ కు తరలించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కానిస్టేబుల్లు నిర్వహించిన ధైర్య సాహసలకు మణుగూరు పట్టణవాసులు పోలీసులు ఉన్నతాధికారులు అభినందించారు కాగా హోలీ పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడాది కొండాయిగూడెం గోదావరి నది స్థానాలు గట్టు వద్ద నున్న పెర్రి పాయింట్లు వద్ద పోలీసులను బందోబస్తు నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే కానిస్టేబుల్ మునిగిపోతున్న యువకులు పరిస్థితిని గమనించి బయటకు తీసుకొని రావటం పోలీస్ శాఖ పై మరింత గౌరవం విశ్వాసం ప్రజలకు పెరుగుతుంది.

## నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయండి

**-నెంబర్ ప్లేట్ లేని వాహనదారుడుపై కేసు నమోదు**



**కారేపల్లి, మార్చి 25 (నినాదం న్యూస్):**
వాహనదారులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకోవాలని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజారాం మాట్లాడుతూ.. కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడిపిన భజ్యా తండకు చెందిన అజ్మీర కపిల్ తో పాటు ద్విచక్ర వాహనంపై 420 కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి, నెంబర్ ప్లేట్లు లేకుండా, త్రిబుల్ రైడింగ్ చేసే వ్యక్తులతో పాటు వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు..

## హోలీ రంగుల కేళి



**కారేపల్లి, మార్చి 25 (నినాదం న్యూస్):**
యువత కేరింతలతో మహిళల సందడితో హోలీ పండగ ఓరెత్తించారు. కారేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయతీలో సోమవారం పెద్దలు, యువకులు, చిన్నారులు, మహిళలు హోలీసంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు పూసుకున్నారు. పండుగ సందర్భంగా ఒకరినొకరు హోలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లోని పలు వీధులలో కాలనీలలో తిరుగుతూ రంగులు చల్లుకున్నారు.దీంతో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది..

# జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు





- కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ ఆడిన కలెక్టర్, సి పి.

**ఖమ్మం, మార్చి 25, ( నినాదం న్యూస్ ):**
జిల్లాలో హోలీ పండుగ ను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఖమ్మం నగరంలో ఆయా పురవీధుల్లో యువతతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సంబరాలను నిర్వహించుకున్నారు. ఆయా అపార్ట్మెంట్లో నివాసముంటున్న మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రంగులను వేద జల్లుకొని, ఆటపాటలతో నృత్యాలు నిర్వహించారు. అదేవిధంగా ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సాంప్రదాయబద్ధంగా, రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రధనుస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.

# వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో విద్యను అందించాలి

- విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేని సృజనాత్మకంగా బోధన చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం న్యూస్):**
మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యాసంస్థలు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో విద్యార్థులకు విద్యను అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీఎస్ డబ్ల్యూ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబుతో కలిసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో కలిసి ముఖ్య అతిథులు పాఠశాల బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చిన్నారులకు ప్రాథమిక దశ నుండి వారి మేధస్సుపై ఎటువంటి ఒత్తిడి లేకుండా సృజనాత్మకంగా విద్యను బోధించేలా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకుల సాధనే లక్ష్యంగా విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి కలిగిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులలో సామాజిక స్పృహను విద్యార్థుల్లో కలిగించాలని, ఆత్మీయత అనుబంధాలను గుర్తించేలా విద్యాలయాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని వివరించారు. కాంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కి వచ్చే విద్యార్థులను వారి ఆలోచనా దృక్పథంకు అనుగుణంగా ఆచరణాత్మకంగా తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యంకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హితోదికంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులను ప్రాథమిక దశ నుండి తీర్చిదిద్దవలసిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. ప్రాథమిక దశలో విద్యార్థులకు పాఠశాలలో తల్లి ప్రేమను అందించే విధంగా ఉపాధ్యాయులు ఆత్మీయతతో విద్యపై ఆసక్తి పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవీందర్ రెడ్డి కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ వినీత రెడ్డి, సెక్రటరీ జగన్మోహన్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల ఉపాధ్యక్షురాలు ఛాయాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోదాడలో ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు

- వేడుకలను పురస్కరించుకొని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి కమిటీ వారు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**అయ్యప్ప దేవాలయంలో...**
అయ్యప్ప జన్మదిన వేడుకలను పురస్కరించుకొని...అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ భక్త బృందం చే పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో...**
కోదాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న శ్రీ మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల రమేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కోదాడ టౌన్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్, అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. **అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో...**
కోదాడ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా అయ్యప్ప స్వామి




పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కోళ్ల కోటిరెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోదాడ పట్టణ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు.

## బిజెపి మరిపెడ మండల అధ్యక్షులుగా కట్టోజు గంగాధర్

**డోర్నకల్, మార్చి 25 (నినాదం న్యూస్)**



మరిపెడ మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా కట్టోజు గంగాధర్ ను నియమిస్తూ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నియమక పత్రాన్ని అందజేశారు.మరిపెడ ప్రభుత్వ అతిథి గృహంలో మానుకోట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి సీతారాం నాయక్ మరిపెడ మండలంలోని వివిధ సంఘ నేతలతో సమావేశం అయ్యారు.బిజెపి మండల అధ్యక్షులుగా నియామకమైన గంగాధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు కట్టబెట్టిన జిల్లా అధ్యక్షులకి,బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేస్తానని,ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తను కలుపుకొని బిజెపి పార్టీ గెలుపు కోసం పనిచేస్తానన్నారు.

## పరకాలలో చిన్నారుల హెూలీ వేడుకలు



**పరకాల, మార్చి 25 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో చిన్నారుల హెూలీ వేడుకలు చూడముచ్చటగా అంబరాన్ని అంటాయి. చిన్ని చిన్ని అడుగులతో రంగురంగుల కలర్లతో హెూలీ వేడుకలు చిన్నారులు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా పరకాల పట్టణంలోని రాజధాని సెంటర్ వద్ద పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. రాజధాని సెంటర్ నుండి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఇంటి వద్దకు కాంగ్రెస్ శ్రేణులు పోయి వారికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుండే స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు డపూ చప్పులతో ఊరేగింపుగా వెళ్లే పరకాల ప్రజలకు పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు ఈ యొక్క సంబరాల వేడుకల్లో పరకాల పరకాల పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మరియు సమన్వయ కమిటీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు కౌన్సిలర్ పంచగిరి జయమ్మ కొలువురు రాజేశ్వరరావు ఒంటరు రామ్మూర్తి పూజారి సాంబయ్య పావుశెట్టి వెంకటేశ్వర్లు ఒంటేరు శ్రావణ్ పబ్బ శ్రీనివాస్ మంద నాగరాజు మెరుగు శ్రీశైలం చందుపట్ల రాఘవరెడ్డి దుబాస్ వెంకటస్వామి చంద్రమౌళి బొచ్చు భాస్కర్ పల్లె దశరథం సారంగపాణి నాగరాజు రమేష్ కిషోర్ భద్రయ్య ఆలేటి రాజు బాసాని సుమన్ రవికుమార్ గడ్డం శివ మచ్చ సుమన్ శ్రీనివాస్ రవీందర్ మడికొండ సంపత్ బుచ్చు ఆనంద్ ఒంటె రవికుమార్ మడికొండ చంగల్ రవి బొచ్చు సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లిలో హెూలీ పండుగ పూట విషాదం

- శనిగరం నుండి చర్లపల్లికి వెళ్తుండగా ఆటో బోల్తా
- శనిగరపు వంశీ మృతి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**పరకాల, మార్చి 25 (నినాదం న్యూస్)**
మద్యం మత్తులో ఆటో నడిపితే.. నిండు ప్రాణం బలైపోయింది. హెూలీ పండుగ స్నేహితులతో కలిసి చేసుకోవాలనుకున్న కలలు కలగానే మిగిలిపోయాయి. కన్నవాళ్ళకు కడుపు కోతను మిగిల్చి,పండగ పూట ఆ కుటుంబాలలో విషాదం మిగిల్చాయి. హెూలీ పండుగ పర్వదినాన ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నలుగురు స్నేహితులు కలిసి మద్యం సేవించి గ్రామానికి తిరుగు ప్రయాణంలో ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెంది. మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గోపాలపూర్ (బత్తివానిపల్లి) గ్రామంలో మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు శనిగరపు వంశీ, ఆటో డ్రైవర్ గంగారపు వినయ్, బొల్లం ప్రశాంత్, శనిగరపు సాయిలు కలిసి సోమవారం శనిగరం గ్రామానికి మధ్యాహ్నం ఆటోలో చేరుకున్నారు. శనిగరం వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేసి మద్యం తాగారు. మధ్యాహ్నం రెండున్నర సమయంలో తిరిగి స్వగ్రామమైన చర్లపల్లి గ్రామానికి వెళు



తుండగా గోపాలపూర్ గ్రామ శివారులో ఆటో డ్రైవర్ వినయ్ ఆటోను అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడంతో ఆటో బోల్తా కొట్టింది. ఆటో బోల్తా కొట్టడంతో శనిగరపు వంశీ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రశాంత్, సాయి, ఆటో డ్రైవర్ గంగారపు వినయ్ లు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కమలాపూర్ సిఐ హరికృష్ణ పోలీస్ సిబ్బంది లు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని మృతున్ని శవ పరీక్ష నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. కాగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ.. మద్యం తాగి అజాగ్రత్తగా ఆటో నడపడంతో ఈ ప్రమాదం సంభవించిందని ప్రాథమిక నిర్ధారణ చేశారు. కాగా ఈ ఘటనతో చర్లపల్లి గ్రామంలో విషాదఛాయలుఅలుముకున్నాయి.చెట్టంత కొడుకు పండగపూట మరణించిన వార్తను విని కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది.

## హెల్త్ క్యాంపు నిర్వహించిన లయన్స్ క్లబ్



**కేసముద్రం, మార్చి 25 (నినాదం న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం తీగలవేణి అర్పనపల్లిలో ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు మెగా హెల్త్ క్యాంపు లయన్ దివంగత వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించాము.సీనియర్ లయన్ లీడర్ స్వర్గీయ వేం పురుషోత్తం రెడ్డి కుమారుడు వేం చేతన్ తన స్వగ్రామంలో స్థానిక ప్రజల సహాయంతో జరిగిన ఈ వైద్య శిబిరానికి మంచి సహకారం అందించారు. ఐదుగురు వేర్వేరు స్పెషాలిటీ వైద్యుల నుండి వివిధ రోగులకు విలువైన మందులు అందించబడ్డాయి. ఈ ఔషధాలను మన సీనియర్ లయన్ బాల్నే భరత్ బాబు, లయన్ తల్లం సుధాకర్, లయన్ రాయభారపు వినోద్ ఆనంద్ మరియు నాన్ లయన్ శ్రీరామ్ శివాజీ స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఈ ఎన్ టి డాక్టర్ లయన్ సాంబశివరావు పిల్లి, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ లయన్ మెరుగు బాబు , సెక్రటరీ లయన్ రాయభారపు వినోద్ ఆనంద్ , వేం చేతన్ మరియు డాక్టర్లు డాక్టర్ ఎం. జట్టాధర్ ఎం బి బి ఎస్ బి ఎన్ బి, డాక్టర్ వై.శిరీష్మ ఎండీ, డాక్టర్ ఎస్.సాయి ప్రసన్న, డాక్టర్ చందా మల్లయ్య , ఆడెపు రాజేందర్ ప్రసాద్,మరియు ఫార్మ్ డి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ ఆనందాల కేళి

**కోదాడ టౌన్, మార్చి 25 (నినాదం న్యూస్)**
కోదాడ మండలం,తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవం వైభవంగా కొనసాగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగా .... ఆదివారం నవ కలశ స్వప్నం పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సోమవారం దేవతాహ్వానం, మండప పూజలు, భేరీ పూజ, హెూమము, ధ్వజారోహణ జరిపి సంతానం లేని దంపతులు గరుడ ప్రసాదం అందించారు. కళ్యాణ మహోత్సవంలో బాగంగా ధ్వజారోహణ అనంతరం దంపతులకు స్వామి వారి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది ఇక్కడి భక్తుల విశ్వాసం. వందల సంవత్సరాలుగా ఇక్కడ దంపతులకు స్వామి అనుగ్రహముతో సంతానం కలిగిందని పెద్దలు చెప్తారు. అందుకే స్వామికి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి అని పేరు వచ్చిందని దేవాలయ అర్చక పురోహితులు తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా



జరుగుచున్నాయి. రాత్రికి ఎదురుకోలు దివిటీ ఉత్సవం స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం జరగును.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ యాదా వేంకటేశ్వర్లు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, సురేష్ దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, వీరబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా హెూలీ సంబరాలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న యువత...
- హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజి గౌడ్



**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
కోదాడలో హెూలీ సంబరాలు కలర్ ఫుల్ గా జరుపుకున్నారు. సోమవారం కోదాడలో సంబరాలు అంబరానంటాయి. ఉరకలేసే ఉత్సాహంతో యువత విద్యార్థులు రంగులతో వీధుల్లోకి వచ్చి పరస్పరం చల్లుకున్నారు. ఆటపాటలలో మునిగి తేలారు. పెద్ద ఎత్తున హెూలీ ఆడారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పండుగ నిర్వహించుకున్నారు. పట్టణంలోని 30 వ వార్డులో జరిగిన హెూలీ సంబరాలలో టియుడబ్ల్యూజేహెచ్ 143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ యువతతో, ప్రజలతో కలిసి హెూలీ వేడుకలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్టులకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. సహజసిద్ధమైన రంగులతో హెూలీ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా యూత్ సభ్యులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చల్లా నివాసంలో హెూలీ సంబరాలు..



**పరకాల, మార్చి 25 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.హెూలీ సందర్భంగా కుటుంబసభ్యులతో బి.ఆర్.ఎస్.నాయకులతో కలిసి హనుమకొండలోని వారి నివాసంలో సహజ సిద్ధమైన రంగులతో హెూలీ జరుపుకున్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సహజ సిద్ధమైన రంగులతో పండుగ జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ హెూలీకి అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరియాలని చల్లా ధర్మారెడ్డి గారు ఆకాంక్షించారు. కెమికల్స్ కలిగి ఉన్న రంగులను హెూలీ పండుగ సందర్భంగా వాడటం వల్ల ఆరోగ్యానికి హానికరం అని సూచించారు.హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని.. కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు.ఈ వేడుకల్లో బి.ఆర్.ఎస్.నాయకులు గురిజాపల్లి ప్రకాష్ రావు, నేతాని శ్రీనివాస్ రెడ్డి,దురిశెట్టి చంద్రమౌళి(చందు),సూదాటి వెంకటేశ్వర రావు,చింతం సదానందం,ఎండి జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు..

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో సోమవారం హెూలీ వేడుకలను బాలబాలికలు ఉత్సాహంగా జరుపుకున్నారు.పట్టణంలో ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హెూలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.




## హెూలీ పండుగ సహజమైన రంగులతో జరుపుకోవాలి

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హెూలీ పండుగ అని రిటైర్డ్ టీచర్ చిల్లంచర్ల వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం భవాని నగర్ ముడియాల భారత రెడ్డి వీధిలో ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిల్లంచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి హెూలీ పండుగని, ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు చల్లుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల నాగలక్ష్మి



వెంకటేశ్వర్లు, చిట్లా స్ఫూర్తి శ్రీకాంత్ రెడ్డి,తాటి మానస,సీత, సఫియా, మాతంగి గగన్ తేజ్,చైతన్య రెడ్డి,భవిత్ రెడ్డి,నాగేంద్ర,తాటి సంజయ్, నవనీత్, పొనుగోటి భువనేష్,మోక్షిత్ రామ్, ధనుంజయ్, తేజశ్రీ, బూన తదితర భవానినగర్ పిల్లలు పాల్గొన్నారు.

## శివాలయానికి లక్ష రూపాయల విరాళం అందజేత



**తుంగతుర్తి, మార్చి 25 (నినాదం న్యూస్)**
శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో శివాలయానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ లక్ష రూపాయల విరాళాన్ని ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాలయం నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కేసముద్రం మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు

**కేసముద్రం, మార్చి 25 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా సోమవారం జరిగాయి. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హెూలీ.. హెూలీల రంగ హెూలీ.. అంటూ చిందులు కూడా వేశారు. ప్రతియేటా మార్వాడీలు పెద్దఎత్తున అంబేద్కర్ పెద్ద బజార్ వద్ద రంగులు చల్లుకుం టూ ఆడేవారు. కానీ ఈసారి వారి అలికిడి కనిపిం చలేదు. పట్టణంలోని పలువురు చిన్న పెద్ద యువకులు నాయకులు, ముఖ్య నాయకులు కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వంశీధర్ హెూలీ శుభాకాంక్షలు తెలి పి రంగులు పోశారు. అలాగ అంబేద్కర్ పెద్ద బజారు వీధిలో, కిష్టాపురంలోపై చిన్న,పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుంటూ ఆనందంగా గెంతులు



వేశారు. జెండా కూడలి వద్ద యువకులు పెద్దఎత్తు న అలాయ్‌బలాయ్ తీసుకుంటూ రంగులు పూసు కుంటూ ఆనందకేళిని జరుపుకున్నారు. వీధుల్లో, అంబేద్కర్ సెంటర్, చిట్టి బేకరి, ఉప్పరపల్లి రోడ్, కిష్టాపురం, పెద్ద బజార్, మొదలగు వీధుల్లో యువ కుల సందడి కనిపించింది. రంగుల అమ్మకాలు జోరుగా జరిగాయి. కొందరు మిత్రులు హెూలీ సంబ రాలు అనంతరం విందుల్లో మునిగితేలారు. వార్డులో ఘనంగా హెూలీ సంబరాలు జరిగాయి. ఈ సంబరాల్లో కేసముద్రం స్టేషన్ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బి ఆర్ ఎస్ బిజెపి కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీ వాళ్లు కేసముద్రం ప్రజలు పాల్గొన్నారు. ముత్యాలమ్మ బొడ్రాయి గుడిలో ప్రత్యేక పూజలు చేసి, అక్కడి నుంచి మెయి న్ రోడ్డు మీదుగా వీధి మొత్తం బ్యాండు మేళాలతో నృత్యాలు చేస్తూ రంగులు పూసుకు న్నారు. ఈ వేడుకల్లో గూగుల్ వీరు నాయక్, వినోద్ కుమార్,భానోత్ దేవేందర్, ఎండి రఫీ, రాహుల్ శ్రీనివాస్, రాజేష్, ఓలం శ్రీను, ఓలం సతీష్, భూమాటి పురుషోత్తం,తేరాల శ్యామ్, రవి,మద్దూరి దినేష్, నాగరాజు, చీకటి నవీన్, రాము, ప్రేమ్, పలువురు యువకులు, చిన్నారులు, మహిళ లు పాల్గొన్నారు.

## రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాము యాదవ్



**తుంగతుర్తి, మార్చి 25 (నినాదం న్యూస్)**
నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి వారి కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన రాము యాదవ్ దంపతులు రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు కూరేశం సంతోష్ కుమార్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య డైరెక్టర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## హోలీ పండుగ పురస్కరించుకొని మంత్రి కొండ సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**



హోలీ పండుగని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ప్రసాదించిన ఈ జీవితాన్ని పండుగలా ఆస్వాదించాలనే సందేశాన్ని హోలీ పండుగ ఇస్తుందని మంత్రి అన్నారు. ప్రకృతి ప్రసాదించిన రంగులే మన జీవితంలోని పలు దశలను ప్రతిబింబిస్తాయని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమ కాంతులు విరజిల్లాలని మంత్రి కొండా ఆకాంక్షించారు. హోలీ పండుగను ప్రజలంతా జాగ్రత్తగా, సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని హన్మకొండ బాలసముద్రం లో సోమవారం ప్రెస్ క్లబ్ లో హోలీ వేడుకల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జర్నలిస్ట్ లతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి జర్నలిస్ట్ లకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే అర్హులైన ప్రతి ఒక జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రంగు రంగుల పండుగ హోలీ మీ జీవితంలో ఆనందాన్ని, సంతోషాన్ని, నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో అన్నదానం...



**సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం లో పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులకు అన్న దానం నిర్వహించారు. ఈ మేరకు సోమవారం దేవాలయం లో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ దాతలు వలకట్ల రాజేశ్వరి రాజేశం,మ ధురమ్మ, వేణు గోపాల్, విశాల భరత్ కుమార్, మనిషా ,భూమిక ,నిషిక ,రూపిక లు అందించిన సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించా రు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్ర తి నెల పౌర్ణమి రోజున బాబా ఆలయంలో అన్న దానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంద ని కరోనా సమయంలో విపత్కర పరిస్థితుల్లో అ న్నదాన కార్యక్రమం వాయిదా పడిందని తిరిగి యధావిధిగా కొనసాగించేందుకు ఈ పౌర్ణమి పు రస్కరించుకొని అన్నదానకార్యక్రమం చేపడుతు న్నట్లు వారు పేర్కొన్నారు బాబా ఆలయంలో ప్ర తి పౌర్ణమికి అన్నదానం చేసే భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని కమిటీ స భ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి జూలూరి అశోక్ సాయిబాబా భక్త బృందం మహిళా గ్రూప్ సభ్యులు పావని నీ రజ,లత,ప్రమోదిని రాజేశ్వరి లక్ష్మి,భారతి నగు నూరి అశోక్,అయిత రమేష్ చేకిలం మారుతి ,సంజీవ్ ,బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఏనుగు నరేంధరె డ్డి, పిట్టల వెంకటేశం,సిరిపురం రమేష్,పెగడ చందు,చకిలం అరుణ్,తుమ్మ రాజ్ కుమార్, జగాలు,బొమ్మిదేని రాజేష్,వెంగళయాదగిరిల తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు ప లువురు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు సీటు వెంకన్నదే..

- చిరకాల కాంగ్రెస్ పార్టీ విధేయుడు..
- మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి అనుచరుడు...
- కోమటిరెడ్డి సోదరులకు నమ్మకస్తుడు..
- ఇప్పటికే ప్రధాన పార్టీలు బీసీ అభ్యర్థుల వైపు మొగ్గు చూపు.....
- రాజగోపాల్ రెడ్డి బీసీ అభ్యర్థులకు మద్దతు తెలపడంతో వెంకన్నకు లైన్ క్లియర్..



**తుంగతుర్తి, మార్చి 25 (నినాదం న్యూస్)**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను గెలిచి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలలో సత్తా చాటుకునేందుకు సన్నద్ధమవుతుంది. దీనికోసం ఇప్పటికే దాదాపు అన్ని పార్లమెంటరీ సెగ్మెంట్లలో అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి నల్గొండ జిల్లా విషయానికి వస్తే నల్గొండ ఎంపీ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డిని నల్గొండ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. మరొక స్థానమైన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిత్వానికి సరైన నాయకుడి కోసం అన్వేషణలో ఉంది.

**బీసీల వైపు మొగ్గు చూపు..**

ఇప్పటికే నల్గొండ ఎంపీ స్థానం జనరల్ విభాగంలో రెడ్డిలకు కేటాయించారు. కాగా ప్రధాన పార్టీలైన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు సైతం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ స్థానానికి క్యామ మల్లేష్,బూర నరసయ్య గౌడ్ లను ఎంపిక చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయింది. రెండు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్,బీజేపీ బీసీ లకు టిక్కెట్లు కేటాయించగ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బీసీ వ్యక్తికి టికెట్ కేటాఇంచాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**చెవిటి వెంకన్నకి మొగ్గు..**

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన చెవిటి వెంకన్న యాదవ్ కు భువనగిరి పార్లమెంటు టికెట్ కేటాయించే అవకాశం ఉంది. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పట్టున్న కోమటిరెడ్డి బ్రదర్స్ తమ కుటుంబం నుంచి ఎవరు పోటీలో లేరని బీసీల వైపే మొగ్గు చూపుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఇటీవలే విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దీంతో బీసీల నుంచి ఎంపి స్థానానికి దరఖాస్తు చేసుకున్న చెవిటి వెంకన్నకు దాదాపు టికెట్ ఖరారు అయినట్లే అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**సునాయాసంగా విజయం సాధించే అవకాశం..**

అయితే భువనగిరి పార్లమెంటరీ పరిధిలోని జనగామ మినహా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సీట్లను కైవసం చేసుకుంది. ఈ యొక్క పార్లమెంటరీ స్థానం పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాన్ని గెలుచుకోవడం చాలా సునాయాసం. కాగా అంతకుముందు కోమటిరెడ్డి సోదరులు ఇద్దరు కూడా ఈ భువనగిరి ఎంపీ సీటు గెలిచిన విషయం అందరికి తెలిసిందే. కోమటిరెడ్డి బ్రదర్స్ కి భువనగిరి పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. మరోపక్క మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి చెవిటి వెంకన్న యాదవ్ అత్యంత అనుచరుడు అనే విషయం అందరికీ తెలిసిందే. దామోదర్ రెడ్డికి భువనగిరి పరిధిలో కార్యకర్తలతో మంచి సంబంధం ఉన్న నేపథ్యంలో ఇక్కడ ఎంపిగా నిలబడే వ్యక్తులకు వీరి ఆశీస్సులు ఉంటే సునాయాసంగా విజయం సాధించే అవకాశం ఉంది. ఇప్పటికే బిఆర్ఎస్,బిజెపి పార్టీలు బీసీ అభ్యర్థులను ప్రకటించింది. దీనికి తోడు ఇటీవల మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సైతం భువనగిరి ఎంపీ స్థానానికి బీసీ అభ్యర్థులకే టికెట్ కేటాయించాలని కూడా అధిష్టానానికి విజ్ఞప్తి చేశాడు. ఈ సమీకరణల దృష్ట్యా చెవిటి వెంకన్న యాదవ్ కె భువనగిరి ఎంపీ స్థానం టికెట్ దక్కుతుందని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత అప్పారి ఆశయాలను సాధించాలి



**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
ఉమ్మడి రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకటస్వామి ఆశయాలను సాధించాలని సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం కోదాడ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కోదాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించి మాట్లాడారు. అప్పారి వెంకటస్వామి విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడిన ఉపాధ్యాయ సంఘ నాయకుడన్నారు. యుటిఎఫ్ సంఘం బలో పేతానికి జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి అన్నారు. అప్పారి వెంకటస్వామి చేసిన సేవలను స్మరించారు అనంతరం అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి జనార్ధన్, డివిజన్లోని ఐదు మండలాల బాధ్యులు పిచ్చయ్య మండవ ఉపేందర్ మాతంగి శ్రీనివాస్ బచ్చయ్య, నక్క శ్రీనివాస్ సీనియర్ నాయకులు కిషోర్ ,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌కే అపార్ట్మెంట్‌లో 3వ అంతస్తులో షార్ట్ సర్క్యూట్



**మంథని, మార్చి 25 (నినాదం న్యూస్)**
మంథని పట్టణంలో సి ఆర్ కే అపార్ట్మెంట్ మూడో అంతస్తులోని గదిలో షార్ట్ సర్క్యూట్ సోమవారం జరిగింది. మూడో అంతస్తు నుండి పొగలు రావడంతో ఫైరింగ్ సిబ్బందికి తెలపడంతో వెంటనే వచ్చి మంటలు ఆర్పారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**చౌటుప్పల్, మార్చి 25 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామవాసులైన బోదాసు నాగరాజు కుటుంబంతో బైక్ నుండి తమ స్వగ్రామానికి వస్తు ఉండగా ప్రమాదశాత్తూ బైక్ యాక్సిడెంట్ అవడంతో కుటుంబ సభ్యుల అందరికి గాయాలు పాలయ్యారు. నాగరాజు కాలు విరగడంతో ఎటు వెళ్ల లేని పరిస్థితి లో కుటుంబ పోషణ కష్టం గా ఉంది అని డాక్టర్ రాజు సమిష్టి సేవ ఫౌండేషన్ కి సహాయం కావాలని అడగగా మేము మీ కడుపు నింపడానికి ఎంతయినా సహాయైనాచేస్తాం అని చెప్పగా 50కేజీల బియ్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ కోర్పూరి సైదులు,యంపిటిసి మందుల శ్రీశైలం, ఉప సర్పంచ్ యమున యాదగిరి,వార్డు మెంబర్ పల్లె మధు,డాక్టర్ రాజు, సమిష్టి సేవ ఫౌండేషన్ టీం పాల్గొన్నారు.



## కోదాడ వాసుకి డాక్టరేట్



**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణానికి చెందిన దేవపొంగు సాయికుమార్ సేవా దృక్పథంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ కోయంబత్తూర్ వారు డాక్టరేట్ ప్రధానం చేయడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రావణ్ , బెజవాడ శ్రావణ్ యువసేన సభ్యులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట బెల్లం 50 రూపాయలకే అమ్మాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**
గత ఐదు సంవత్సరాలుగా వనపర్తి లో పట్టణంలోని కిరాణా షాపుల్లో బెల్లం అమ్ముకుండా వర్తక సంఘం పేరిట అమ్మటాన్ని నిరసిస్తూ వస్తున్నాం ప్రభుత్వం మారినా వ్యవస్థ మారలేదు అనడానికి నిదర్శనం ఇలాంటి సాక్షాలే అని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు గతంలో తప్పులు ఇప్పుడు ఎలా ఒప్పుఅవుతాయి. సంఘాల పేరిట కొందరు మాత్రమే వ్యాపారస్తులను ప్రజలను బెల్లం అమ్మకాలు చేపట్టి మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు చాలా పేద వ్యాపారసులు బెల్లం కోసం వర్తక సంఘాన్ని ఆశ్రయించాలంటే వర్తక సంఘంలో సభ్యులై ఉండాలని సంఘానికి డిపాజిట్ కట్టుకోలేని స్థితిలో ఉన్నారని దీనిని వర్తక సంఘం ఆలోచించి బెల్లం అమ్మకాలను తక్షణమే వ్యాపారస్తులు స్వతహాగా బెల్లం అమ్మకాలు చేసుకునేందుకు గతంలో లాగా కాకుండా ప్రజల అవసరాలకు ఉండే బెల్లాన్ని తెచ్చుకొని అమ్ముకునేందుకు కొత్త ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీద వ్యాపారస్తులు కిరాణా షాపులు అన్నీ వస్తువులు అమ్ముకుంటున్నప్పుడు బెల్లం ఎందుకు అమ్ముకోకూడదు. నిషేధిత బెల్లం మాత్రమే అమ్మకూడదు. పండగ పూట తెల్ల బెల్లం అందరూ అమ్ముకోవచ్చని. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ సీఐ చెప్పిన మాట ప్రకారం ప్రతికిరాణంలో తెల్లబెల్లాన్ని అమ్ముకోవచ్చు కానీ కొందరు అధికారులతో కుమ్మక్కై వర్తక సంఘం ద్వారా బెల్లం తెచ్చి అధిక ధరలకు అమ్ముకోవడం వ్యాపారంగా వర్తక సంఘం వ్యవహరిస్తుందని దీనిని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కొత్త సంఘం వారితో మాట్లాడి ఇప్పుడున్న బెల్లం 55 రూపాయలకు పండగ పూట 50 రూపాయలకే అమ్మాలని చెప్పడంతో వారు ఒప్పుకొని రేపటినుండి అదేవిధంగా అమ్ముతామని వర్తక సంఘం నాయకులు అఖిలపక్షంతో పేర్కొన్నారు వర్తక సంఘం సరసమైన ధరలకే బెల్లం అమ్మకాలు చేస్తామని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలకు సేవ చేయండి కానీ, శావ చేయవద్దు అని తెలుపడం జరిగింది బెల్లం ఒక వేళ 50 రూపాయల కంటే ఎక్కువగా అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ జిల్లా కలెక్టర్ ను కోరారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్)**



సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ ఆధ్వర్యంలో హోలీ పండుగను పురస్క రించుకొని చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోత్స వాల మధ్య ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీశుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్,వాకర్స్ అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, అమీర్ శెట్టి రాజలింగు,చొప్పరి సుమన్,కొలిపాక రవీందర్, వాసాల శ్రీనివాస్, కందునూరి కుమార్,కామని వెంకటేశం, కామని శ్రీకాంత్,చిలువేరి ప్రవీణ్,అ మిరి శెట్టితిరుపతి, బైరగోని ప్రభాకర్ గౌడ్, వేగోళం మల్లికార్జున్ గౌడ్,గ్యాస్ శ్రీనివాస్, వేణు,మల్లేశం ,ఎలిగేటి రమేష్, ఆర్టీసీస్వామి, పల్ల శ్రీనివాస్,అ భిలాష్ శ్రీనివాస్,ఎల్లయ్య, ప్రశాంత్, కాశీం, నవీన్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ మౌన ప్రదర్శన

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించారు ముందుగా గుడిబండ రోడ్డు లో గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ తాము దశాబ్దాల కాలంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామన్నారు వినియోగదారులకు కావలసిన అన్ని రకాల సేవలను సదుపాయాలను అందిస్తున్నామన్నారు తమకు ఆయిల్ కంపెనీలు చెల్లిస్తున్న కమిషను గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పెంపుదల లేకుండా చెల్లిస్తున్నారన్నారు బంకులలో నిర్వహణ ఖర్చులు విద్యుత్ చార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో ప్రస్తుతం తమకు వచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కమిషను పెంచడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీలర్లు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గరినే శ్రీధర్ వంగవీటి లోకేష్ గన్నవరపు నాగరాజు శేషు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని తాకిన సంబరాలు

- **ఘనంగా హెూలీ వేడుకలు**

**జగిత్యాల, మార్చి 25 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలో మంగళవారం హెూలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పిల్లలు, పెద్దలు తమ స్నేహితులకు రంగులు చల్లి సంబరాలు జరుపుకుంటూన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో యువకులు వాహనాలపై కలియతిరుగుతూ సంబరాల్లో మునిగితేలారు. హెూలీ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారుల నివాసాల వద్ద అభిమానులు, కార్యకర్తలు హెూలీ వేడుకలను జరుపుకున్నారు. పిల్లలు తమ స్నేహితులకు రంగులు చల్లడం కోసం వారి వెంట పరుగులు తీసి రంగులు చల్లుతూ సంబరాలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ నివాసాల్లో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని వివిధ సంఘాల నాయకులు వారికి రంగులు



చల్లి శుభాకాంక్షలు తెలిపారు.

**కుటుంబసభ్యులతో ఎస్పీ హెూలీ సంబరాలు**

ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేలుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రంగులు చల్లుకుని సాంప్రదాయ రీతిలో నృత్యాలు చేశారు.

**జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు**


ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సంప్రీత్ సింగ్ మాట్లాడుతూ హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని,హెూలీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు , ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సి.ఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హెూళీ పండుగ సంబరాలు



**వెల్గటూర్, మార్చి 25 (నినాదం న్యూస్)**
మండలంలో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండే చిన్నారులు,యువకులు,మహిళలు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుని సోదర భావంతో మెలిగి హెూలీ పండుగను ఆహ్లాధంగా జరుపుకున్నారు.గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో యువత ఒక్కచోట చేరి సందడి చేస్తూ హెూలీ పండుగను ప్రత్యేకంగా జరుపుకున్నారు.హెూలీ పండుగతో గ్రామాల్లో సందడి వాతావరణం చోటు చేసుకుంది.

## హెూలీ వేడుకల్లో ఎంపీపీ దంపతులు



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
ఇల్లంతకుంట ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ దంపతులు హెూలి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని ఈ హెూలీ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అన్నారు.

## కుటుంబసభ్యుల మధ్య హెూలీ సంబరాలు



**కరీంనగర్, మార్చి 25 (నినాదం న్యూస్)**
కరీంనగర్‌లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఏంపి బండి సంజయ్ కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా హెూలీ వేడుకలు జరుపుకొన్నారు. ఒకరికి,ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని రంగులు పూసుకొని అనంతరం బైక్ పై వాడ, వాడ ల తిరిగి కార్యకర్తలకు, ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపినారు ఈ వేడుకలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో వైభవంగా కుంభాభిషేకం

- **హాజరైన జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి**

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గత మూడు రోజులుగా మహా కుంభాభిషేకంలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అందులో భాగంగా జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి చేతుల మీదుగా సోమవారం జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో కుంబాభిషేకం మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. కుంభాభిషేకం చివరి రోజున స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు.. శని, ఆదివారాల్లో జరిగిన హెూమాలకు స్వామి పూర్ణాహుతి గావించారు...అనంతరం ఆలయ శిఖరం పై వేదమంత్రాల మధ్య కుంబాభిషేక కార్యక్రమం నిర్వహించారు.. ఈ వేడుకకు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, జగదీశ్వర్, అలిమిల్ల రాజేంద్రప్రసాద్, అనుమాస రాజేందర్, వీర రాజు, మామిడాల మనోహర్, శ్రీధర్, శివ, వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యి స్వామి వారిని దర్శించుకున్నారు.

## అన్నదాన కార్యక్రమానికి విరాళం అందించిన ఎంపీ బండి సంజయ్

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
అపర శబరిమలైగా పేరుగాంచిన జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా కుంభాభిషేక కార్యక్రమంకి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్నదాన నిమిత్తం 50 వేల రూపాయలను విరాళంగా అందించినట్లు స్థానిక బిజెపి నాయకులు తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సోమవారం పట్టణానికి చెందిన బిజెపి నాయకుల ఆధ్వర్యంలో 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం టెంపుల్ సిటీగా మారుతున్నదని ఇప్పటికే అనేక దేవాలయాలతో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని పట్టణ ప్రజలు కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, కంకణాల సురేందర్ రెడ్డి, సంపెల్లి సంపత్ రావు, బచ్చు శివన్న, రావుల శ్రీనివాస్, ఎదరపురం అశోక్,



శ్రీనివాస్, యమసాని సమ్మయ్య, కైలాసకోటి గణేష్, అయిత యుగంధర్, భూపతి రాజన్న అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్ల జయేంద్ర గురుస్వామికి, ముష్క వీర రాజుకు అందించారు.

## హుజురాబాద్ సీఐతో కలిసి యువకుల హెూలీ సంబరాలు

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణంలో హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య సోమవారం ప్రజలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. హెూళి పండగలో భాగంగా హుజురాబాద్ పట్టణంలో పట్టణ సి ఐ తో కలిసి స్నేహ పూర్వక వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పట్టణ నాయకులు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, బండారి సదానందం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు,



విజేందర్, పాకాల మధుకర్ రెడ్డి, సందమల్ల నరేష్,గంటా కిరణ్ రెడ్డి,ఐలయ్య , ఖాజీపేట శ్రీనివాస్,ఏర్ర రవీందర్ ఏర్ర కుమార్,చందు, శ్రీనివాస్, కుడికాల శ్రీనివాస్, నడిగుట రమేష్, విష్ణు ,సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హెూలీ సంబరాలు

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆవరణంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలో ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో సౌభాగ్య విజయాలు కలగాలని ప్రతి ఇంట్లో హెూలీ సంబరాలు తీసుకొని రావాలని సుఖసంతోషాలతో



జీవించాలని హెూలీ సంబరాల నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు సునీత కదారి తిరుమల.లక్ష్మి .మల్లేశ్వరి . సుమతి. స్వర్ణలత. నర్సింగ్ .సాయి. యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ. రోహన్.తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఆనందోత్సాహాల మధ్య హెూలీ వేడుకలు

- **ఈ హెూలీ పండుగతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి**
- **టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు హెూలీ పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా యువతీ యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ఉదయం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో డాక్టర్స్ తమ సిబ్బందితో కలిసి హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు అలాగే కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి వద్ద హెూలీ పండుగను మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా సంతోషంగా హెూలీ పండుగ జరుపుకోవాలని నియోజకవర్గం ప్రజల జీవితాల్లో ఈ రంగుల వలె వెలుగులు నిండాలని వారి జీవితాలు రంగుల భయం కావాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం పురోగతి వైపు దూసుకు వెళ్తుందని పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మాట తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అన్ని పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు



**కరీంనగర్, మార్చి 25 (నినాదం న్యూస్)**
కరీంనగర్ స్థానిక అంబెద్కర్ స్టేడియంలో శివ వాకర్స్, డిస్ట్రిక్ట్ వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు జరిగినవి ఒకరికి,ఒకరు శు భాకాంక్షలు తెలుపుకొంటూ కలర్స్ పూసుకొని ఆనందంగా జరుపుకోన్నారు.హెూలీ అంటేనే చెడు పై మంచి సాధించడం వాకర్స్ సభ్యులు స్టేడియంలో కలియ తిరిగి సోదర భావం తో రంగులు పూసుకొన్నారు. అందరం ఐక్యంగా ఉండాలని సుచించారు. ఈ కార్యక్రమం లో శివ వాకర్స్ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, సెక్రటరీ బిషన్ సింగ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఆడెపు కమలాకర్, చంద్రం, మధు, డిస్ట్రిక్ట్ వాకర్స్ అధ్యక్షులు కన్నం శ్రీనివాస్, సెక్రటరీ కేంసారపు తిరుపతి, గౌరవ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి, కిషనరావు, చాడ రవీందర్ రెడ్డి, సుమన్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జవానులతో హెూళీ వేడుక



**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
విధి నిర్వహణలో ఉన్న జవానులతో హెూలీ 2024 వేడుకను ప్రతీ సంవత్సరం లా వీదిలోని బంధువులతో, మిత్రులతో కాకుండా విధి నిర్వహణలో ఉన్న జవానులతో జరుపుకోవటం ఆనందంగా ఉందని చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు దూడపాక శ్రీనివాస్ అన్నారు. తమ కుటుంబాన్ని వదిలి దేశ ప్రజలు తమ కుటుంబంగా బావించి విధులు నిర్వహిస్తున్న జవానులకి మూడు రంగుల త్రివర్ణపు రంగును వారి చెంపకు అద్ది, మిఠాయి తినిపించి హెూలీ పండుగ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు,మన రాష్ట్రానికి కూలి, ఇతర వృత్తులమీద మన రాష్ట్రానికి వచ్చిన వారిని కుటుంబ సభ్యులుగా బావించి పండుగ రోజు వేడుక చేసుకోవటం దేశ సౌభ్రాతుత్వానికి నిదర్శనం అని చేయూత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఈ వేడుకను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య,ఫౌండేషన్ సభ్యులు భాను,శిరీష,మరియు ప్రశాంత్, క్రాంతి,మాలిక్ పాష తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన ఉర్దూ అకాడమీ చైర్మెన్ తహర్



**జగిత్యాల, మార్చి 25 (నినాదం న్యూస్)**
పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని సోమవారం ఉర్దూ అకాడమీ చైర్మెన్ తహర్ బిన్ హందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసం ఇందిరా భవన్ కు చేరుకున్న చైర్మన్ కు స్వాగతం పలికి తహెర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ ప్రచార కమిటి సభ్యులు గిరి నాగభూషణం తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసీ అందించిన పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్, మార్చి 25 (నినాదం న్యూస్)**
కరీంనగర్ నియోజకవర్గం.కరీంనగర్ రూరల్ మండలం చామన్ పల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మ ఆరోగ్య సమస్యలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 2,50,000 రెండు లక్షల యాబై వేల రూపాయలు కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ మంజూరు చేయించారు.ఈసందర్భంగా ఎల్ఓసి మంజూరు చేయించిన కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## 27న సాంబశివ దేవాలయంలో శివ కళ్యాణం

**సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్)**
ఈనెల 27న బుధవారం మండల కేంద్రంలోని శ్రీ భవాని సాంబశివ దే వాలయంలో శివ కళ్యాణం నిర్వ హించబడదని ఆలయ పూజారి పారు వెల్లి రమేష్ శర్మ తెలియజేశారు. ఈ మేరకు 27 బు ధవారం మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వా మి ఆలయ ఆవరణలోని శ్రీ భవాని సాంబశివ దే వాలయంలో శివ కళ్యాణం నిర్వహించబడున ని దేవాలయ చైర్మన్ పల్ల మురళీ,కమిటీ సభ్య లు తెలిపారు.ఈ శివ కళ్యాణం వేడుకలకు భక్తు లు అధిక సంఖ్యలోపాల్గొనిస్వామివారిఆశీస్సు లు పొందగలరని ఆలయ చైర్మన్,పాలక మండ లి కోరారు.

# తెలంగాణలో రంగుల కేళీ హోలీ







## చిన్నారులు సందడితో.. రంగుల వేడుకలు...

తెలంగాణలో హోలీ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. వాడవాడలా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా రంగులతో హోరెత్తించారు. ఒకరిపై మరొకరు ఉత్సహంగా రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. వివిధ జిల్లాల అధికారులు సైతం హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పరస్పరం రంగులు పూసుకుంటూ వేడుకలు చేసుకున్నారు. పల్లె నుంచి పట్నం వరకు పలు ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపించింది.







## ఘనంగా హోలీ సంబురాలు.. రంగుల్లో మునిగితేలిన జనం



**అల్వాల్ మార్చి25(నినాదం న్యూస్):** హోలీ పండుగ పురస్కరించుకొని అల్వాల్ సర్కిల్ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పిల్లలు పెద్దలు రాజకీయ నాయకులు అందరూ హోలీ పండుగలో నిమగ్నమై ఉన్నారు.



**మునగాల,మార్చి25 (నినాదం న్యూస్):** మునగాల మండలంలో హోలీ పండగ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకు న్నారు. ఉదయం నుంచే తమ తమ వీధులలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పాల్గొన్నారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరి ఆట ఆడారు. వీధులు, రోడ్లు రంగులమయం అయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### వాడ వడలో హోలీ వేడుకలుప్రేమ ఆప్యాయతలు తెలిపే పండుగ హోళీ



**మహేశ్వరం, మార్చి 25 (నినాదం న్యూస్)** ప్రేమ ఆప్యాయతలు తెలిపే పండగ హోలీ అని మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ ఆధ్వర్యంలో రామావత్ పంత్య నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ అమ్రు నాయక్, రామావత్ దశరథ్ నాయక్, మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జి కిషన్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ ఏఐసీసీ డాక్టర్ రవి నాయక్, అబ్దుల్ పుర్ మెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ ముఖ్య నాయక్, చెరుకుపల్లి మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు కోర్ర రవి నాయక్, రంగారెడ్డి జిల్లా జనసేన రూప్సింగ్ నాయక్, కడ్తాల్ మండలం జనసేన అధ్యక్షులు జటావత్ సార్య నాయక్, జటావత్ తార్యా నాయక్, జటావత్ హర్యానాయక్, విశాల్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటు, వివిధ రంగులను చల్లుతూ.. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ రంగుల వసంతోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని , కొత్త శక్తిని సుఖ సంతోషాలు, శాంతి సౌఖ్యాలు నింపాలని , ఆనందకరమైన , సురక్షితమైన, రంగులతో హోలీ జరుపుకోవాలని పేర్కొన్నారు. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో.. పండుగలకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి పండుగను ఆనందోత్సాహాల మధ్య సుఖ సంతోషాలతో జరుపుకుంటున్నారని అన్నారు. పిల్లలు హోలీ ఆడేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రసాయనాలతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సాధారణమైన సహజసిద్ధమైన రంగులు, నీటితోనే అట్టహాసంగా హోలీ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలకు ఆ గ్రామం దూరం..



దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగులు నిండాలని ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య చిన్నాపెద్దా తేడా లేకుండా హోలీ ఆడారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబురాల్లో మునిగిపోయారు. కేవలం రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డాన్స్?లతో ఎంజాయ్ చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా హోలీ వేడుకలు జరుపుకున్నారు. కానీ ఈ గ్రామంలో మాత్రం హోలీ వేడుకలకు దూరంగా ఉంటారు. ఎందుకో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో మాత్రం ప్రజలు హోలీ వేడుకలు జరుపుకోరు. హోలీ సంబరాలకు దూరంగా ఉండటం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. కానీ ఇక్కడి గ్రామస్తులంతా హోలీ రోజంతా ఆధ్యాత్మికంగా గడిపి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతూ ఉంటారు. గ్రామంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. శ్రీ వేంకటేశ్వరస్వామిని గ్రామస్తులు ఇలవేల్పుగా భావించి ఆలయంలో పూజలు చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆరు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి తిరుకల్యాణం మాత్రం హోలీ పండుగ రోజున ఘనంగా నిర్వహిస్తారు. హోలీ పండుగ రోజున స్వామి వారి తీరు కళ్యాణాన్ని నిర్వహించడం వందల ఏళ్ల నుంచి ఆనవాయితీగా వస్తోంది. హోలీ రోజున ఉదయం అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తిరు కళ్యాణోత్సవాన్ని కనుల పండుగగా జరుపుకుంటారు. మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్తారు. ప్రతి ఏటా హోలీ రోజున స్వామివారి బ్రహ్మోత్సవాల్లో జరిగే స్వామి వారి తీరు కల్యాణంలో ముప్పారంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు కూడా తరలివస్తారు. దీంతో ఆ గ్రామస్థులు హోలీ సంబరాలకు దూరంగా ఉంటూ భక్తి భావంతో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణంలో పాల్గొంటారు.

## ఆనందాల రంగుల కేళి హోలీ

### రంగుల్లో మునిగి తేలిన చిన్నా పెద్ద





**ధర్మపురి, (నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజలు హోలీ పండగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఆదివారం రాత్రి సంప్రదాయ బద్దంగా కామ దహనం చేసి సోమవారం ఉదయం నుంచి



చిన్న పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ హోలీ పండగను జరుపుకు న్నారు.. సహజ సిద్ధమైన రంగులనే వాడాలని ప్రభుత్వం చేసిన ప్రచారంతో ఈ ఏడాది రసాయన రంగుల వాడకం పూర్తిగా తగ్గిపోయింది... జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహిం చుకున్నారు.. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సి.ఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గోర్సిక్‌వాడి గోర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు



**డోర్నకల్, మార్చి 25 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లాలోని రామచంద్రపురం కాలనీలో గోర్సిక్ వాడి గోర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు బంజారా సంప్రదాయంలో దూండ్ హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బంజారాలు ప్రత్యేక గౌరవాన్ని నాయకత్వం కలిగి ఉంటారు.వీళ్ళు బంధువులు ఇంటికి వచ్చినప్పుడు బంజారా లను చూసి సాంప్రదాయ సిద్ధాంతాలను నేర్చుకోవాలని నైతిక విలువలు మానవీయ విలువలు పాటించిన వారిలో ముందంజలో బంజారాలు ఉంటారు.కానీ ఏ మత గ్రంథాలు ఏ చరిత్రకారులు ఏ పుస్తకాలలోనూ బంజారాల చరిత్రను రాయలేదు.ఏ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం ఈ నాగరిక సమాజంలో పూర్వం నుండి బంజారా బిడ్డలు మోసపోతూనే ఉన్నారు. కావున బంజారాల సాంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు ఎంతో గొప్ప వైనవని ప్రత్యేకమైన వని చెబుతూ ఉంటారు.వీరి గురించి గోర్ సిక్కు వాడి గోర్ సేన చాటి చెప్పడంలో ముందుంజలో ఉంటారు.కావున ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో రామచంద్రపురం కాలనీలో హటియానాయక్ ఇంటి ఆవరణలో దుండ్ హెూలీ అనే కార్యక్రమం గోర్ సిక్ వాడి బంజారా జాతి నాయకులతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది గోర్సిక్ వాడి ప్రతి బంజారా బిడ్డలను బంజారా జాతిని ఏకం చేసే కార్యక్రమంలో ముందంజలో ఉంటుంది.కావున ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నుండి కర్ణాటక నుండి రాజస్థాన్ నుండి మత పెద్దలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే బంజారా బిడ్డలంటే ఒక ఇంటి ముందు వెళ్లి హెూలీ అడుక్కోవడం కాదు మనమే పది మందికి అన్నం పెట్టే వాళ్ళము కావున మన సంప్రదాయాలను మట్టిలో కలపకుండా గోర్ తమ్ముళ్లు గోర్ అన్నలు గోర్ అమ్మలు అందరూ కలిసి మన బంజారా సాంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గోర్ సిక్ వాడి మత పెద్దలు కేతావత్ పరశురాం నాయక్,మూడు రవీందర్ నాయక్,పాండు నాయక్,హటియ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ రాంజీ నాయక్,బోడ హరిలాల్ నాయక్,భాను కిరణ్ నాయక్,సూర్యప్రకాష్,భాను బాబురావు,లక్ష్మణ్, మనోహర్ చౌహన్,ధర్మానియాడి టీం మహిళలు ఆడపడుచులు పిల్లలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**కోదాడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
కోదాడ మండల పరిధిలోని, దొరకుంట ఏజీయల్ నెమలిపురి, గోండ్రియాల, తమ్మర అగ్రికల్చర్, గణపవరం ఏజీయల్ ,కూచిపూడి ఏజీయల్, మరియు కె టి యల్ ఇండస్టియల్ ఫీడర్లలో నేడు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు సోమవారం,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన మృతదేహాలను పరిశీలించిన ఎస్పీ



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామ సమీపంలోని వార్ధా నదిలో హెూలీ పండుగ రోజున ఈతకు వెళ్లిన నలుగురు యువకులు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, సందర్శించారు. జరిగిన సంఘటన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన నలుగురు యువకులు కౌటాల మండలం కేంద్రానికి చెందిన నదిమాబాద్ కాలనీ కాలనీకి చెందినవారుగా గుర్తించారు. ప్రవీణ్ (23) సాయి (22) కమలాకర్ (22) సంతోష్ (25) గా గుర్తించారు. గజ ఈత గల సహాయంతో వీరి మృతదేహాలను వెలికి తియడం జరిగిందని తెలిపారు. ఈత రాకున్నా సరదా కోసం నీటిలో దిగితే నీటిలో మనకి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉన్నదని, ఎట్టి పరిస్థితులలో ఈత రానివారు అత్యుత్సాహంతో నీటిలోకి వెళ్ళవద్దని సూచించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**జమ్మికుంట, మార్చి 25 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ మండలంలోని గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణా చేసిన ఎవరైనా అక్రమ మద్యం రవాణా చేసిన అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం పెట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించిన నిబంధనలకు మించి డబ్బులు తరలింపులు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అంతేకాకుండా సోషల్ మీడియాలోఇతరులను కించపరిచే విధంగా పోస్టులు సోషల్ మీడియాలో పెట్టకూడదని అలాంటి సంఘటనలకు పాల్పడితే గ్రూప్ అడ్మిన్ తో పాటు, పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తిస్తున్నామని అలాంటి గ్రామాల్లో ఎన్నికలను సజావుగా నిర్వహించడమే పోలీసుల కర్తవ్యం అని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. గతంలో రౌడీ షీటర్, హిస్టరీ షీట్, బైండోవర్ కేసులు ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి. లేనిపక్షంలో మండల తహసిల్దార్ ముందు ప్రొడ్యూస్ చేయడం జరుగుతుందని ని



తద్వారా లక్ష రూపాయల జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని సిఐ మండల మున్సిపల్ పరిధిలోని ప్రజలకు సూచించారు. మున్సిపల్, మండల పరిధి గ్రామాల్లోని ప్రజలకి పోలీసు తరపున చిన్న విజ్ఞప్తి చేస్తున్నామని గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లు మీ దృష్టికి వస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తొర్రూరులో అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలు



**తొర్రూరు, మార్చి 25 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో సమవాటం అంగరంగ వైభవంగా హెూలీ సబరాలను నిర్వ హించారు. స్థానిక మండలపరిధిలోని కంటాయపాలేం కాస్నా తండాలో సాంప్రదాయ పద్ధతిలో కెమికల్స్ లేని స్వచ్ఛమైన రంగులతో హెూలీ పండుగ కనువిందుగా జరుపుకున్నారు. ఈ హెూలీ సంబరాలలో ఎండీ యాకూబ్, జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, భాస్కర్ నాయక్, మురళి నాయక్, రవి నాయక్, కోటి నాయక్, దేవా నాయక్ లతో పాటు జర్నలిస్టులు సర్వీ నాగరాజు, కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, తదితరులు పాల్గొని మడిపల్లి, కంటాయాపాలెం గ్రామాలలో రమణీయమైన ప్రకృతి రంగులతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ హెూలీ పండుగ రోజు ప్రతి ఒక్కరూ ఎలాంటి భేషజాలు లేకుండా కుల మతాలకు అతీతంగా జరుపుకునేదే హెూలీ పండుగ అని... ప్రతీ ఒక్కరూ హెూలీ పండుగ ను తొర్రూరులో జరుపుకున్నారని తెలిపారు.

## అంబరాన్నంటిన సంబరాలు

- హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. సాంప్రదాయ రీతిలో ప్రజలు ఆనందోత్సవాల వేడుకను మధ్య జరుపుకున్నారు. వయోభేదం లేకుండా మహిళలు పురుషులు, యువకులు, చిన్నారులు వేడుకల్లో పాలుపంచుకున్నారు. పరస్పరం రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల పరిధిలో ఉదయం నుండి చిన్నారులు వీధుల్లోకి వచ్చి రంగులు చల్లుకున్నారు. స్నేహితుల ఇళ్లకు వెళ్లి వేడుకలకు ఆహ్వానించారు. కేరింతలతో కేరింతలతో సందడి చేశారు. మహిళలు కూడా హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎలిగేడు మండలం, శివపల్లిలోని తన నివాసంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖనిలో ఇన్ హెూలీ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పెద్దపల్లిలోని కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఇతర ఉద్యోగులతో కలిసి పాల్గొన్నారు.



# జిల్లాలో ఆనందోత్సవాల నడుమ హెూలీ వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 25 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, మంచిర్యాల,బెల్లంపల్లి నియోజకవర్గాల్లోని ప్రజలు హెూలీ వేడుకలను ఆనందోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు.సోమవారం తెల్లవారుజాము వరకు కాముడీ దహనం చేసి ఉదయం రంగురంగుల రంగులతో సాంప్రదాయబద్ధంగా హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు,మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల నివాసంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు హెూలీ వేడుకలను ఆనందోత్సవాల నడుమ నిర్వహించారు.అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలోని పట్టణంలో భవిత డిగ్రీ కళాశాలలో స్థానిక మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్న,పెద్ద తేడా లేకుండా నృత్యాలతో కేరింతల కొడుతు పలు రకాల సంప్రదాయమైన రంగులతో హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ వేడుకల్లో స్థానిక వ్యాపారస్తులు ఆనంద్ లోయ,దిలీప్ సోని,బాలాజీ సోనీ,అజయ్ లోయ,బాలు ప్రసాద్ లోయ,కమల్ సార్డా,పురుషోత్తం సార్డా,కృష్ణకాంత్ సోనీ,కమల్ లాహెూటి,మనీష్ మారు,బాల ప్రసాద్



మారు,రాముచిత్ లాంగి,గన్ శ్యామ్ దాస్ లోయ,మక్మల్ శాండక్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా టిపిసిసి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి నివాసంలో ఏర్పాటు హెూలీ సంబరాలను పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొని ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలిపుకున్నారు.ఈ సంవత్సరం నిర్వహించుకున్న హెూలీ వేడుకల్లో ప్రజలు అందరు సాంప్రదాయమైన రంగులు వాడడం విశేషం.

## హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి ఎమ్మెల్యే నివాసంలో హెూలీ సంబరాలు



**సుల్తానాబాద్, మార్చి 25 (నినాదం న్యూస్)**
హెూలీ పండుగ నియోజకవర్గ ప్రజలందరి జీవితా ల్లో సుఖ సంతోషాలు నింపాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండలం శివపల్లిలో ఎమ్మెల్యే నివాసంలో హెూలీ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో కలిసి హెూలీ సంబరాలు పాల్గొని నియోజకవర్గ,ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెూలీ పండుగ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, చెడుపై మంచి సాధించిన విజయా నికి ప్రతిక హెూలీ పండుగ అని ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మినుపాల ప్రకాశ్రావు,అం తటి అన్నయ్య గౌడ్,గాజుల రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సాయిరి మహేంద ర్, కౌన్సిలర్లు కూకట్ల గోపి, దున్నపోతుల రాజ య్య, గుర్రాల శ్రీనివాస్,చింతల రాజు, రఫిక్, కాంగ్రెస్ నాయకులు పొన్నం తిరుపతి గౌడ్,రా ములు,సంతోష్ గౌడ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కామ సంజీవ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల నుండి అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది, మార్చి 25 (నిదానం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండలం పాట్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలిక ఉన్నత పాఠశాల వసతి గృహం నుండి ఆదివారం అర్ధరాత్రి ఆటో ట్రాలీలో 15 బియ్యం బస్తాలను అక్రమంగా తరలిస్తుండగా విద్యార్థినిలు పట్టుకున్నారు.గత కొంతకాలంగా వసతి గృహ ఇన్చార్జి పరుశురాం విద్యార్థులకు ఇవ్వవలసిన బియ్యాన్ని నిత్యవసర సరుకులను అక్రమంగా తరలిస్తున్నాడని గమనించిన విద్యార్థినులు, మాటువేసి ఆదివారం అర్ధరాత్రి బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. వార్డెన్ పరశురాం గత కొంతకాలంగా అక్రమాలకు పాల్పడుతున్నాడని విద్యార్థినులు ఆరోపించారు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ కు సైతం ఈ ఎకరాలలో హస్తము ఉన్నదని ఆరోపిస్తున్నారు. ప్రిన్సిపాల్ సహకారంతోనే వార్డెన్ పరశురాం ఈ అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. విద్యార్థులకు పెట్టవలసిన బియ్యాన్ని పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు,అక్రమాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## ఆడిటోరియాన్ని ప్రారంభించడం అభినందనీయం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 25 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ వారిచే లిశ్రీరామ విజయంలి పౌరాణిక పద్య నాటిక ప్రదర్శన మినీ రవీంద్రభారతిలో మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.మొదటగా కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించినారు.అనంతరం లిశ్రీరామ విజయంలి పౌరాణిక పద్య నాటకాన్ని తొలిసారిగా వేదికపై ప్రదర్శించడంతో ప్రేక్షక మహాశయులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.చివరిగా శ్రీరామ విజయం పౌరాణిక పద్య నాటికలోనీ కళాకారులను కమిటీ సభ్యులు చిరుసత్కారాలతో వారిని సత్కరించి అభినందించారు .ఈ కార్యక్రమంలోవ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్షులు గ్యార సాయిలు, బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్. ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్, నిర్వహించిన

# నేషనల్ వర్క్‌షాప్ విజయవంతం

- 'దక్షిణ భారతదేశంలో' కాలేయ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని హెచ్చరిస్తున్న గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య నిపుణులు
- 500+ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య నిపుణుల భాగస్వామ్యంతో "బ్రిడ్జ్ ది గ్యాప్స్-లివర్ చాప్టర్ పై యశోద హాస్పిటల్ యొక్క నేషనల్ కాన్ఫరెన్స్, లైవ్ వర్క్‌షాప్ విజయవంతమైంది



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** దక్షణ భారతదేశంలో రోజురోజుకి కాలేయ వ్యాధులు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది జీవితాలపై కాలేయ వ్యాధులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వైరల్ హెపటైటిస్, ఫ్యాటీ లివర్, లివర్ ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్‌ల వరకు అనేక రకాల కారణాలను విస్తరిస్తోంది. బ్రిడ్జ్ ది గ్యాప్స్- లివర్ అధ్యాయం హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో ఈరోజు నిర్వహించబడింది, ఇది విజ్ఞానం మార్పిడికి ఒక అద్వితీయమైన అవకాశాన్ని, వేదికను అందించింది మరియు పేరు సూచించినట్లుగా, గ్యాప్‌లను తగ్గించింది. "కాలేయ వ్యాధులు భారతదేశంలో ఒక అంటువ్యాధి వలె వేగంగా వ్యాప్తి చెందుతోంది, ప్రతి ఐదుగురు పెద్దలలో ఒకరు దీని బారిన పడుతున్నారు. భారతదేశంలో కాలేయ సంబంధిత మరణాలు సంవత్సరానికి 268,580 (మొత్తం మరణాలలో 3.17%)కి చేరుకున్నాయి, ఇది ప్రపంచ 2 మిలియన్ల కాలేయ సంబంధిత మరణాలలో 18.3%కి దోహదపడింది. కాన్ఫరెన్స్‌కు హాజరైన 500 మందికి పైగా వైద్యులు మరియు సర్జన్‌లతో కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది. హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లోని స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఆఫ్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ అండ్ లివర్ సర్వీసెస్ గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ రంగంలో రోగుల సంరక్షణ, పరిశోధన మరియు వైద్య విద్యలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేసింది. స్థిరమైన నిబద్ధతతో, జిఐ మరియు కాలేయ వ్యాధులు ఉన్న వ్యక్తుల సంక్లిష్ట అవసరాలను తీర్చడానికి వైద్య సాంకేతిక పరిజ్ఞానం, మల్టీడిసిప్లినరీ సహకారం మరియు రోగి-కేంద్రీకృత సంరక్షణలో తాజా పురోగతిని ఈ విభాగం అనుసంధానిస్తుందని, యశోద గ్రూప్ హాస్పిటల్స్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి తెలిపారు. కాలేయ వ్యాధులు గణనీయమైన ఆరోగ్య భారాన్ని కలిగి ఉన్నందున, ఈ సమావేశంలో ఫ్యాటీ లివర్, వైరల్ హెపటైటిస్, సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్ వంటి ముఖ్యమైన ఆరోగ్య సమస్యలను ఈ సమావేశంలో ప్రస్తావించారు. ప్యానెలిస్ట్ లు, ప్రెజెంటర్‌లు హెపటైటిస్‌కి సంబంధించిన విభిన్న విధానాల గురించి వివరంగా చర్చించారు మరియు వ్యక్తిగత రోగులకు తగిన చికిత్సా వ్యూహాలను రూపొందించడానికి అత్యాధునిక చికిత్సా విధానాలు, ఫ్యాటీ లివర్ వ్యాధి యొక్క అసాధారణ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, కాన్ఫరెన్స్ నివారణ, ముందస్తుగా గుర్తించడం మరియు సమస్యల నిర్వహణకు సంబంధించిన వ్యూహాలకోసం చర్చించారు. కాలేయం సైలెంట్ కిల్లర్‌గా ఉండటంతో, నివారణ, స్క్రీనింగ్ వ్యూహాల యొక్క లోతైన విశ్లేషణ జరిగింది మరియు ఆల్కహాలిక్ డిపెండెన్స్ చికిత్సతో పాటు ఆల్కహాలిక్ హెపటైటిస్ యొక్క అధునాతన నిర్వహణ వ్యూహాలు ఆవిష్కరించబడ్డాయి. యశోద హైటెక్‌లోని స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ డిపార్ట్‌మెంట్ యొక్క ముఖ్య లక్షణాలుబీ సమగ్ర రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలు, నిపుణుల బహుళ-క్రమశిక్షణ బృందం, వినూత్న చికిత్స పద్ధతులు, అత్యాధునిక పరిశోధన మరియు క్లినికల్ ట్రయల్స్, పేషెంట్, ప్రెసిడెంట్-వైద్యుల బృందం డాక్టర్ నవీన్ పోలవరపు, డాక్టర్ సంతోష్ ఎనగంటి, కె.ఎస్. సోమశేఖర్ రావు, డాక్టర్ గోపి శ్రీకాంత్ మరియు డాక్టర్ శరత్‌చంద్ర గోరంట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌లు ఉన్నారు.



## పండగల పరిరక్షణ అతిపెద్ద బాధ్యత

### హయత్ నగర్ డీన్ ఆర్ శ్రీనివాస్ గౌడ్ - శ్రీ వశిష్ట ఇన్ఫినిటీలో ఘనంగా హోళీ వేడుకలు





**సిటీ బ్యూరో మార్చి 25(నినాదం న్యూస్):** భారతీయ సంస్కృతిలో పండుగలు అతి ముఖ్యమని, అటువంటి పండగలను పరిరక్షించడం మనందరి బాధ్యత అని,అందులో '' శ్రీ వశిష్ట' విద్యాసంస్థలు ముందుంటాయని హయత్ నగర్ డీన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ అన్నారు .సోమవారం హయత్ నగర్ భాగ్యలత కాలనీలోని "ఇన్ఫినిటీ "బ్రాంచ్ లో జరిగిన హోలీసంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల్లో ఏ. జి.ఎ. అసోసియేట్డీన్స్ ,ప్రిన్సిపల్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ సిబ్బంధి, విద్యార్థులు పాల్గొని సాంప్రదాయకమైన రంగులు చల్లుకొని ఆనం దంలో మునిగితేలారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ లింగమనేని ప్రమీలారాణి, జనరల్ మేనేజర్ వంశీ చంద్ర లు " చరవాణి" ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిహెచ్‌ఎంసి అధికారులు

# వేధింపులను ఆపాలి

### వేమిరెడ్డి ఎంక్లేవ్ సొసైటీ అధ్యక్షులు నరసింహారెడ్డి



**సిటీ బ్యూరో మార్చి 25(నినాదం న్యూస్):** బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లో సర్వేనెంబర్ 129/68 లో సుప్రీంకోర్టు తీర్పుతో జిహెచ్‌ఎంసి అనుమతులు పొందిన 41మంది సేల్ డీడ్లతో చేపట్టిన నిర్మాణాలకు అడ్డుపడుతూ అక్రమార్కులకు కొమ్ముకాస్తూ ,జిహెచ్‌ఎంసి లోని అధికారులు కొంతమంది, తమ కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే ఈ వేధింపులను ఆపాలని వేమిరెడ్డి ఎంక్లేవ్ సొసైటీ అధ్యక్షులు నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు . 2017వ సంవత్సరంలో తమకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పుతో జిహెచ్‌ఎంసి అనుమతులతో నిబంధనలను పాటిస్తూ మొదలు పెట్టిన నిర్మాణాలకు అడ్డు తగులుతూ సుకుమార్ రెడ్డి అనే వ్యక్తి ఒక ప్రముఖ ఇంగ్లీష్ పత్రికను అడ్డం పెట్టుకొని రెవెన్యూ, జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ, తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని త్వరలోనే అతనిపై చట్టపరంగా చర్యలకు ఉపక్రమిస్తామని, హైకోర్టు ఇంతకుముందే నాట్ టూ ఇంటర్ ఫియర్ ఆర్డర్ జిహెచ్‌ఎంసికి ఇచ్చిన నిర్మాణానికి ఎలా అడ్డుపడతారని ప్రశ్నించారు. త్వరలోనే తమ కాలనీవాసులమందరము జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆర్డీవో ను కలిసి సుప్రీంకోర్టు తీర్పు కాపీలను జిహెచ్‌ఎంసి నుండి పొందిన అనుమతులను కోర్టు ప్రతులను వారికి సమర్పించనున్నామని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమార్కుల నుండి కోర్టు ఉత్తర్వుల మేరకు నిర్మాణాలను చేపట్టేటట్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులకు మేలు జరిగితే.. కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం : హరీశ్‌రావు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని రైతాంగానికి రైతుబంధు ఇచ్చి మేలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుబంధు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా రైతుబంధు రాలేదు. అధికారంలోకి రాగానే రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మేం కాంగ్రెస్ లాగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయం. వెంటనే రైతుబంధు ఇవ్వమని కోరుతున్నాం. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం సాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులకు మేలు జరిగితే.. మేం కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం, ఫిర్యాదు చేయం. స్వాగతిస్తాం.. రాజకీయాల కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకున్నాం.. కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇచ్చాం. మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు అయ్యాయి. నేరుగా రైతుబంధు పంపిణీ చేశారు. రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా రైతులకు అందించి లక్షకు పైగా రైతు కుటుంబాలను ఆదుకున్నాం. తుమ్మల నాగేశ్వర్ రావు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేసి పాలేరు నియోజకవర్గంలో సాగునీరు అందించాం. ఇలా రైతులకు మేలు జరిగిదంటే కేసీఆర్ హయాంలోనే. కేసీఆర్ హయాంలో రైతుల మోటార్లు కాలలేదు. నీళ్లకు ఇబ్బంది రాలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలలేదు అని మహిళా రైతులు స్పష్టం చేశారు. దేవుడి లాంటి కేసీఆర్‌ను ఓడగొట్టుకొని, దెయ్యం లాంటి కాంగ్రెస్‌ను గెలిపించుకున్నామని రైతులు పేర్కొన్నారని హరీశ్‌రావు తెలిపారు.






# నటనలో దిట్ట ప్రియమణి

### ఫ్యామిలీ మాన్ సీరిస్‌లో అద్భుత నటన

ఏ భాషలో నటించినా తన నేటివిటీ ఉన్నట్లుగా నటించే నటీమణుల్లో ప్రియమణి ఒకరు. ఎందరో పరభాషా నటీమణులు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వచ్చారు, కానీ అందులో తెలుగు కొందరు మాత్రమే నేర్చుకున్నారు. కానీ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ ఇన్ని భాషలు అతి సునాయాసంగా మాట్లాడుతూ, అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్న నటి మాత్రం ఎవరైనా ఉంటే అది కేవలం ప్రియమణి మాత్రమే. టు తెలుగు సినిమాలే కాకుండా, అటు తమిళం, మలయాళం, హిందీ సినిమాలు కూడా అప్పుడప్పుడూ చేస్తూ తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి ప్రియమణి. ఈమధ్యనే ఓటిటి లో కూడా తన ప్రతాపం చూపిస్తూ, అక్కడ కూడా పెద్ద విజయం సాధించారు అనే చెప్పాలి. మనోజ్ బాజ్ పేయి తో 'ఫ్యామిలీ మాన్' సిరీస్ లో తనదైన నటన చూపించి అందరినీ అబ్బుర పరచిన నటి ప్రియమణి. అందుకే అదే సిరీస్ రెండో సీజన్ లో కూడా ప్రియమణి కి మంచి ప్రాధాన్యమైన పాత్ర ఇచ్చారు దర్శకుడు రాజ్ డీకే లు. తెలుగులో ఆహా ఓటిటి ఛానెల్ 'భామా కలాపం' అనే సినిమాని ప్రియమణి ప్రధాన పాత్రలో తీశారు. అది విజయవంతం అయింది. దానికి సీక్వెల్ గా 'భామా కలాపం 2' అనే ఇంకో సినిమా కూడా ఈమధ్యనే విడుదల చేశారు. ఇది కూడా విజయవంతం అయింది. ఈ రెండు సినిమాలు కేవలం ప్రియమణి తన ప్రతిభతో విజయవంతం అయేట్టు చేయగలిగారు. గత నెలలో విడుదలైన 'ఆర్టికల్ 370' అనే సినిమాలో కూడా నటించి మెప్పించింది. అందులో ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీగా ప్రియమణి నటించింది. ఈ సినిమా థియేటర్స్ లో కూడా విడుదలైంది, మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇది రాజకీయ నేపథ్యంలో తీసిన సినిమా.

ఇప్పుడు 'మైదాన్' అనే హిందీ సినిమాలో కూడా చేస్తున్న ప్రియమణి, ఒక తమిళ సినిమా, కన్నడ సినిమా కూడా చేస్తోంది. ప్రముఖ నటి విద్యా బాలన్ కి ప్రియమణి కజిన్ అవుతుంది. అలాగే ప్రియమణి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలు చాలా చక్కగా మాట్లాడే నటి ప్రియమణి. ఇన్ని భాషలు మాట్లాడే నటులు చాలా అరుదుగా వుంటారు. అలాగే జాతీయ ఉత్తమ నటితో పాటు, తన నటనకి ఎన్నో అవార్డులు గెలుచుకున్న నటి ప్రియమణి.

సినిమా



## నటనలో దూసుకుపోతున్న శ్రీలీల

తెలుగునాట వరుస చిత్రాలతో దూసుకుపోతోంది కథానాయిక శ్రీలీల. తాజాగా చైన్నైలో ఓ కళాశాల వార్షికోత్సవానికి హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీల గెస్ట్‌గా హజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టాలీవుడ్‌లో అగ్రభాగాన దూసుకు పోతున్న కథానాయిక శ్రీలీల. పూజా హెగ్డే,రష్మిక మందన్నా వంటి వారిని వెనక్కి నెట్టి తెలుగు నాట వరుస చిత్రాలతో దూసుకుపోతూ హయ్యెస్ట్ పేయిడ్ కథానాయికగా పేరు సంపాదించింది. సంక్రాతికి విడుదలైన గుంటూరు కారం సినిమాలో చివరి సారిగా కనిపించిన శ్రీలీల ప్రస్తుతం ఒక్క పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మాత్రమే నటిస్తోంది. తన డాక్టర్ కోర్స్ ÷నైల్ స్టేజస్‌లో ఉండడంతో సినిమాలకు కాస్త విరామం ప్రకటించింది. అడపాదడపా ఈ మధ్య ఎక్కువగా ప్రైవేట్ కార్యక్రమాలలో మాత్రమే కనిపోస్తోన్న ఈ ముద్దుగుమ్మ చాలా జ్యెవెలరీ, బట్టల షాప్‌లకు అంబాసిడర్‌గా సైన్ చేసింది. ప్రకనటల్లోనూ తానే ముందుంటోంది. తాజాగా చైన్నైలో ఓ ప్రైవేట్ మెడికల్ నిర్వహించిన వార్షికోత్సవానికి తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీలగెస్ట్‌గా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఫ్యామిలీ స్టార్ నుంచి మరో పాట విడుదల



విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న సినిమా 'ఫ్యామిలీ స్టార్'. దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు. పరశురామ్ దర్శకుడు, కాగా గోపి సుందర్ ఈ సినిమాకి సంగీతం సమకూర్చారు. విజయ్, పరశురామ్, గోపి సుందర్ ఇంతకు ముందు 'గీత గోవిందం' సినిమాకి పని చేశారు, ఇప్పుడు మళ్ళీ ఆ ముగ్గురూ ఈ 'ఫ్యామిలీ స్టార్' కి చేతులు కలిపారు. ఇంతకు ముందు సినిమా సంగీతపరంగా పెద్ద విజయం సాధించటమే కాకుండా, సినిమా కూడా విజయ్ కెరీర్ లో బెస్ట్ సినిమాగా సాధించింది, ఇప్పుడు ఈ 'ఫ్యామిలీ స్టార్' కూడా అంతకన్నా పెద్ద విజయం సాధిస్తుందని అనుకుంటున్నారు. ఈరోజు 'మధురం కదా' అనే ఒక లిరికల్ పాటని విడుదల చేశారు. శ్రీమణి రచించిన ఈ పాటని శ్రేయ ఘోషల్ పాడారు. ఈ సినిమా ఏప్రిల్ 5న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలెట్టారు, అందులో భాగంగానే ఇంతకుముందు రెండు పాటలను విడుదల చేశారు, ఇది ఇప్పుడు మూడవ పాట. విజయ్ దేవరకొండ ఈ 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో మళ్ళీ ప్రాభవంలోకి వస్తారని అతని అభిమానులు ఎదురు చూస్తున్నారు.

## ప్రియుడితో తాప్సీ రహస్య వివాహం

సౌత్, నార్త్ ఇండస్ట్రీల్లో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను బాలీవుడ్‌లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది. తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరు స్తుంటుందన్న పేరుంది ఆమెకు. కాగా, తాజాగా ఈ పంజాబీ భామ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బో ను రహస్యంగా పెళ్లాడినట్లు సమాచారం. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో ఈ ప్రేమ జంట వివాహ బంధంతో ఒక్కటైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్చి 20న ప్రీ వెడ్డింగ్ వేడుకలు జరిగినట్లు సదరు కథనాలు పేర్కొ న్నాయి. అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే వీరి వివాహానికి హాజరైనట్లు సమాచారం. త్వరలో ముంబైలో తమ స్నేహితులకు గ్రాండ్‌గా పార్టీ ఇవ్వనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తాప్సీకి అత్యంత సన్నిహితులు షేర్ చేసిన ఫొటో లు వీరి పెళ్లి వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. తాప్సీ బెస్ట్ ఫ్రెండ్, ప్రొడ్యూసర్ కనిక, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ వివాహానికి హాజరైనట్లు తెలుస్తోంది. వారు షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పెళ్లి విషయంపై తాప్సీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కాగా, మాథియాస్ బోతో తన ప్రేమ గురించి తాప్సీ ఇటీవలే బయట పెట్టిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల నుంచి మాథియాస్ బోతో ప్రేమలో ఉన్నానని చెప్పింది. 'దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలినాళ్లలోనే అతడితో పరిచయమైంది. ఇన్నేళ్ల కాలంలో మా బంధం



మరిం తగా బలపడుతూ వచ్చింది. అయితే మా ప్రేమ వ్యవహారం గురించి ఇప్పటివరకు నేను ఎక్కడా మాట్లాడలేదు. ప్రేమ, పెళ్లి విషయంలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. మాథి యాస్ బోతో నేను చాలా సంతోషంగా ఉన్నా. బ్రేకప్ చెప్పేసి మరో బంధంలో అడుగుపెట్టాలనే ఆలోచన ఏ రోజూ రాలేదు' అని చెప్పుకొచ్చింది తాప్సీ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741